E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387



PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక : 140 మంగళవారం, ఏప్రిల్ 28, 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-


# కేసీఆర్ పార్టీకే మనుగడ లేదు

## కొత్త పార్టీ సంగతి తర్వాత



హైదరాబాద్:కవిత కొత్త పార్టీ (తెలంగాణ రాష్ట్ర సేన) ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కొత్త పార్టీ సంగతి తరువాత, ముందు ఉన్న పార్టీ (బీఆర్ఎస్) ఉంటుందా ఊడుతుందా కేసీఆర్ పార్టీకే మనుగడ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది తప్ప, భవిష్యత్ లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం అప్పుడు వారు ఎలా మాట్లాడినా సహించారన్న ఆయన, అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారని అన్నారు.కేసీఆర్ చావు నేనెందుకు కోరుకుంటా : కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలతో ఎలాంటి సంబంధాలు లేవని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటేనని, రంగు, రుచి లేదని వ్యాఖ్యానించారు. వారు నటిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి అని, ఆయన చావును తానెందుకు కోరుకుంటానని సీఎం రేవంత్ అన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే తమకు మంచిదన్న రేవంత్ రెడ్డి, కేసీఆర్ మర మనిషో కాదో కుటుంబ సభ్యులకే తెలియాలన్నారు. వివక్ష లేని పాలన కాంగ్రెస్‌దని, తమకు ప్రతిపక్షమే లేదన్నారు.కేంద్రంపై ఒత్తిడి తెస్తాం : పీసీ ఘోష్ కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుపట్టలేదని, కొన్ని సాంకేతిక లోపాలున్నాయని మాత్రమే చెప్పిందని అన్నారు. నివేదిక ఆధారంగా చర్యలు వద్దని కోర్టు చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ తర్వాతే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు. సీబీఐ వివరాలు కోరితే అన్నీ ఇస్తామని, విచారణ మొదలైతే అన్నీ బయటకు వస్తాయని చెప్పారు. సీబీఐ విచారణ కోరితే కేంద్రం 48 గంటల్లో లోపల వేస్తామన్నారని సీఎం గుర్తు చేశారు. సీబీఐ విచారణ కోరినా కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడట్లేదు? అని, విచారణ కోసం కేంద్రం వద్దకు వెళ్తామని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు కోర్టు పరిధిలో ఉందని తోసిపుచ్చారు.అసెంబ్లీ భవనాలకు నష్టం కలగకూడదు : పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అసెంబ్లీ ప్రాంగణం భద్రతను పటిష్టం చేయాలని ఆదేశించారు. అసెంబ్లీ ప్రాంగణంలో చేపట్టాల్సిన పనులపై అంతకుముందు శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్?లో సీఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేశారు. సభ గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, మెంబర్స్‌కు మరింత ప్రైవసీ ఉండాలన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో మెంబర్స్ కోసం క్లబ్ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో సభ్యుల కోసం వాకింగ్ ట్రాక్, క్రీడల కోసం ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. వచ్చే సమావేశాల నాటికి సెంట్రల్ హాల్ సిద్ధం కావాలన్నారు. హెరిటేజ్ భవనాలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

## రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదు

### - మా ఎంపీలు ఉండుంటే రణరంగం సృష్టించే వాళ్లు



హైదరాబాద్ :తెలంగాణ ఏర్పాటు గురించి కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని మాజీ సీఎం కేసీఆర్ మండిపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదని, బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లని హెచ్చరించారు. కాళేశ్వరంపై రాజ్యసభలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ మాట్లాడితే బీఆర్ఎస్ పక్షనేత సురేశ్ రెడ్డి గట్టిగా ఖండించారని గుర్తు చేశారు.రైతుల పరిస్థితి దిగజారిపోయింది : తెలంగాణ గురించి బీజేపీ ఎంపీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తనను ఎన్నోసార్లు, ఎంతో మంది మానసిక క్షోభకు గురిచేశారన్న కేసీఆర్, హైదరాబాద్ విషయంలో రాజీపడాలని సోనియాగాంధీ ఎన్నోసార్లు చెప్పారని గుర్తుచేశారు. సోనియా గాంధీ ఎన్నోసార్లు చెప్పినా తాను రాజీపడలేదని, అది తన చిత్తశుద్ధి అని స్పష్టం చేశారు. ప్రజలకు ఇన్ని కార్యక్రమాలు చేసినా ఎందుకు ఓడామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. 60 లక్షల సభ్యత్వాలు ఉన్నా ఎందుకు ఓడిపోయామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్న ఆయన రాశి కాదు వాసి ముఖ్యమన్నారు. రాజీనామా చేయమంటే పారిపోయారు : సింగరేణి కార్మికులకు అన్నీ చేసినా ఆ ప్రాంతంలో ఓడిపోయామన్న కేసీఆర్ కాంగ్రెస్ నేతలు అక్రమాలు, భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు విసుగు చెందారని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేయాలంటే కిషన్‌రెడ్డి పారిపోయారని గుర్తుచేశారు.

## ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం

# ప్రమాణ స్వీకారం

### - హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 27 : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామంగా ఇద్దరు ప్రముఖులు ఎమ్మెల్సీలుగా (సోమవారం) ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొఫెసర్ కోదండరాం, మహ్మద్ అజారుద్దీన్ శాసనమండలి సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై అభినందనలు తెలిపారు. అలాగే పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు.మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తా: మంత్రి అజారుద్దీన్ తాను కెప్టెన్ కాదని.. తమ కెప్టెన్ రేవంత్‌రెడ్డి అని మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో క్లీన్‌బౌల్డ్ ఉండదని చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో చూస్తూ, ఆడుకుంటూ వెళ్లాలని అన్నారు. తనకు పొలిటికల్ ఫ్యాన్స్ కంటే.. క్రికెట్ ఫ్యాన్స్ ఎక్కువ అని తెలిపారు. పొలిటికల్ ఫ్యాన్స్‌ను కూడా తాను పెంచుకుంటానని తెలిపారు. తనకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పెద్దలు తన కోసం చాలా చేశారని ప్రస్తావించారు. ప్రజల కోసం ఇంకా కష్టపడి పని చేస్తానని స్పష్టం చేశారు. మైనార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మైనార్టీల కోసం చాలా సహాయం చేశారని తెలిపారు. ప్రత్యర్థి పార్టీలు ఏమైనా మాట్లాడటం సహజమని పేర్కొన్నారు.నాకు మంత్రి పదవిపై ఆశ లేదు: కోదండరాంతనకు మంత్రి పదవిపై ఆశ లేదని ఎమ్మెల్సీ కోదండరాం వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని చెప్పుకొచ్చారు. గతంలో తనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన తన పని ఆగలేదని.. కొనసాగుతోందని స్పష్టం చేశారు. వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. లక్ష్యాలను ఎంచుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సమస్యలు, ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఇప్పటివరకు చేస్తున్న పనిని సమర్థవంతంగా పూర్తి చేయడానికి తనకు ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని వెల్లడించారు. జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతానని తెలిపారు. గతంలో ఏ రకంగా తన జీవన శైలి ఉందో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిలబడతానని.. వారికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని కోదండరాం పేర్కొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడిని జయించాలి



విశాఖ: పనిపై దృష్టిపెడితే ఒత్తిడి అధిగమించే అవకాశం ఉంటుందని క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ అన్నారు. నెట్స్‌లో ప్రాక్టీస్ చేయడం వల్లే తాను ఒత్తిడిని అధిగమించి క్రికెట్‌లో రాణించగలిగినట్లు చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలకు సచిన్ టెండూల్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాఖలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. తనకెంతో ప్రత్యేకమైనదని సచిన్ అన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టిపెడితేనే ఒత్తిడి తగ్గుతుందని సూచించారు. తాను నెట్స్‌లో ప్రాక్టీస్ చేయడం వల్లే క్రికెట్‌లో అద్భుతాలు చేసినట్లు పేర్కొన్నారు. ఒత్తిడిని జయించడం మాములు విషయం కాదని.. చేసే పనిపై దృష్టిపెడితే అది సాధ్యమవుతుందని తెలిపారు. తన తండ్రి సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చారని, ఆయనకు చదువంటే ఎంతో ఇష్టమని సచిన్ చెప్పుకొచ్చారు.

## విద్యుత్ కొనుగోలు ఛార్జీలు

# తగ్గించేందుకు చర్యలు



అమరావతి, ఏప్రిల్ 27: విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళి కలు సిద్ధం చేస్తోంది. యూనిట్ ధరను రూ.4. 60కు తగ్గించేలా కసరత్తు చేస్తోంది. సోమవా రం రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన విద్యుత్ శాఖపై సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్రంలో రెన్యూవ బుల్ ఎనర్జీ ఉత్పాదన పెంచడమే లక్ష్యంగా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈవీ వాహనాల వినియోగంపై ప్రజల్లో విస్తృత స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. ఇంధన రంగంలో పరిశోధనకు ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.పీఎం సూర్య ఘర్, కుసుమ్ పథకాల అమలులో లక్ష్యాలు చేరుకునేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. విద్యుత్ వినియోగదారులకు, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంఓయూలు కుదుర్చుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.పీఎం కుసుమ్ సహా సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇప్పటికే కుదుర్చుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లోపు కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని వారికి ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలతోపాటు ప్రజల్లో విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని.. అందుకోసం విద్యుత్ పొదుపు ఉపకరణాల వినియోగాన్ని ప్రోత్సహించేలా కార్యాచరణ రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## భారత్, న్యూజిలాండ్ సంబంధాల్లో

# ఇదో గొప్ప రోజు



న్యూ ఢిల్లీ :భారత్, న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్-న్యూ జిలాండ్ సంబంధాల్లో ఇదో గొప్ప రోజు అని, ఇది ఇరుదేశాల అభివృద్ధిని మరింత వేగ వం తం చేస్తుందని అన్నారు."భారత్-న్యూజి లాండ్ భాగస్వామ్యంలో ఈ రోజు ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోతుంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మన రెండు దేశాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుంది. ఇది మన మధ్య ఉన్న నమ్మకాన్ని, ఉమ్మడి విలువలను, ఆశ యాలను ప్రతిబింబిస్తోంది. ఈ ఒప్పందం వల్ల మన రైతులు, యువత, మహిళలు, ఎంఎస్ ఎంఈలు, చేతివృత్తుల వారు, స్టార్టప్‌లు, విద్యార్థులు, ఆవిష్కర్తలకు ఎంతో మేలు చేకూరుతుంది. ఇది అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుంది. సరికొత్త అవకాశాలను సృష్టిస్తుంది. వివిధ రంగాల్లో మన సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తుంది. న్యూజిలాండ్ పెట్టనున్న 20 బిలియన్ డాలర్లు (రూ.1.6 లక్షల కోట్లు) పెట్టుబడితో మన వ్యవసాయం, తయారీ, టెక్నాలజీ రంగాలకు మేలు జరుగుతుంది. ఇది ఇరుదేశాలకు మరింత సుసంపన్నమైన, చైతన్యవంతమైన భవిష్యత్‌కు మార్గాన్ని సుగమం చేస్తుంది" అని పేర్కొన్నారు.

## అంబర్‌పేట్ అగ్నిప్రమాదంలో అదుపులోకి వచ్చిన మంటలు




హైదరాబాద్, ఏప్రిల్ 27: నగరంలోని అంబర్‌పేట్ చౌరస్తాలో మహీంద్రా సర్వీసింగ్ సెంటర్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో మంటలు అదుపులోకి వచ్చాయని సికింద్రాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ నరసయ్య వెల్లడించారు. ఇంకా పొగ క్లియర్ కావాల్సి ఉందన్నారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారని వివరించారు. మొత్తం నాలుగు అగ్నిమాపక శకటాలతో ఈ మంటల ను అదుపులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ అగ్ని ప్రమాదంలో రెనాల్ట్ సర్వీసింగ్ సెంటర్లోని పరికరాలన్నీ కాలి బూడిదయ్యాయని తెలిపారు. వేసవికాలం నేపథ్యంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదన్నారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. ఈ అగ్ని ప్రమాదంలో సిబ్బంది నిర్లక్ష్యం ఏమైనా ఉందా? అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నామని అడిషనల్ డీసీపీ నరసయ్య తెలిపారు. అగ్నిప్రమాదం కారణంగా.. ఈ సర్వీసింగ్ సెంటర్ వెనుక వైపు నివసిస్తున్న ప్రజలను మరో ప్రాంతానికి తరలించామన్నారు. వేసవికాలం అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉందన్నారు. దీంతో ఇల్లు, కార్యాలయంలోని కరెంట్ వైరింగ్ తరచూ తనిఖీ చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు అడిషనల్ డీసీపీ నరసయ్య సూచించారు

## తెలంగాణను కాపాడుకునేందుకు మరోసారి

# తెగించి కొట్లాడుదాం




హైదరాబాద్ :మొన్న ఉద్యమ పార్టీగా.. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కీర్తి మనది.! నిన్న అధికార పార్టీగా.. పదేళ్లపాటు రాష్ట్రాన్ని ప్రగతి పథాన నడిపించిన ఘనత మనది..!! నేడు ప్రధాన ప్రతిపక్ష పార్టీగా.. కోట్లాది ప్రజల పక్షాన దగాకోరు సర్కారు పైసమర శంఖం పూరించి తెలంగాణ గొంతుకగా నిలిచిన చరిత మనది..!! అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ప్రజలతో విడదీయలేని పేగు బంధానికి ప్రతీక.. తెలంగాణ స్వీయ రాజకీయ అస్థిత్వ పతాక.." మన గులాబీ జెండా " అని కేటీఆర్ అన్నారు. 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తమ శక్తినంతా ధారపోసి నిస్వార్థంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ సైనికులందరికీ పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ సారథ్యంలో ఈ రెండున్నర దశాబ్దాల ప్రయాణంలోని ప్రతి పేజీ చారిత్రాత్మకం.. ప్రతి పోరాటం ప్రతిష్టాత్మకం..ప్రతి మలుపు ఓ చెరగని సంతకం అని అన్నారు. ఎన్నెన్నో త్యాగాలు, బలిదానాల పునాదుల మీద సాధించిన తెలంగాణ, కాంగ్రెస్ కబంధహస్తాల్లో విధ్వంసం అవుతున్న వేళ.. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన.. మరో ప్రతినబూనుదామని పిలుపునిచ్చారు. తెలంగాణను కాపాడుకునేం దుకు మరోసారి తెగించి కొట్లాడుదామని అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం.. మనమం తా పునరంకితం అవుదామని అన్నారు.

# తాటికొండ నాగేశ్వరి మృతికి కారణమైన కుల పెద్దలపై కేసు నమోదు చేయాలి

**తెలుగు గళం న్యూస్ అనంతరం ఏప్రిల్ 27**
తాటికొండ నాగేశ్వరి మృతికి కారణమైన బేడ బుడగ జంగం కుల పెద్దలపై తక్షణమే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ డిమాండ్ చేశారు.అనంతపురం జిల్లా కలెక్టరేట్ ముందు మహిళా ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ, వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి,ఆర్ఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి సామ్రాట్ మధు, బహుజన రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోయ ఆదినారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పూజారి నరసింహమూర్తి పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ గార్లదిన్నే మండలం ఆర్.ఎస్. కల్లూరు గ్రామానికి చెందిన తాటికొండ నాగేశ్వరి (భర్త: మహేష్) ఈ నెల 16న ఆత్మహత్యాయత్నం చేసి, అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 17న మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనకు ఆమె తండ్రి విభూతి గాంధీ, ప్రియుడు విభూతి సింహాద్రి, అలాగే కుల పెద్దలు కారణమని




ఆరోపించారు.వివాహేతర సంబంధం నేపథ్యంలో కుల పెద్దలు పంచాయితీ పేరుతో డబ్బులు వసూలు చేసి, బాధితురాలిని అవమానించడం, కుటుంబ సభ్యుల చేత హింసకు గురిచేయడం వల్ల ఆమె తీవ్ర మనోవేదనకు గురై ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఉరి వేసుకున్న తర్వాత కూడా ఆసుపత్రికి తరలించడంలో ఆలస్యం చేయడం ఆమె మృతికి కారణమైందని అన్నారు.కుల పంచాయితీల పేరుతో మహిళలపై దౌర్జన్యాలు, డబ్బుల వసూళ్లు, అవమానాలు జరుగుతున్నాయని, ఇటువంటి చట్టవిరుద్ధ చర్యలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో సంబంధిత కుల పెద్దలు, కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.లేదంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కురువ పద్మావతి, రామాంజినమ్మ, కోమలి, పావని, కుళ్లాయమ్మ, అఖిల, లింగమ్మ, షాను, తబుసమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్‌ను కలిసిన కేబుల్ టీవీ జేఏసీ నాయకులు



**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 27**
తెలంగాణ కేబుల్ టీవీ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బి. నరసింహ చారి, బరిగెల శివ, మహేష్ ఉపాధ్యాయ తదితరులు నూతన ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్ ముకుందా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కేబుల్ టీవీ సమస్యలపై వినతి పత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు.కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ సదుపాయం కల్పించాలని కోరారు. అలాగే వార్తల సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులు, నెట్‌వర్క్ ఆపరేటర్ల నుంచి వస్తున్న ఆర్థిక సమస్యలను వివరించారు.రాష్ట్ర స్థాయిలో 12 మందికి, జిల్లా స్థాయిలో నలుగురికి చొప్పున పాత విధానంలోనే అక్రిడేషన్లు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ అంశాలపై కమిషనర్ ముకుందా రెడ్డి సానుకూలంగా స్పందించి, కేబుల్ టీవీ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని జేఏసీ నాయకులు తెలిపారు.

# ఏప్రిల్ 28 నుంచి మే 5 వరకు కొనుగోలు కేంద్రాల సందర్శన

**- తెలంగాణ రైతు సంఘం పిలుపు**

**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 27**
తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలు కొత్తగూడెంలో విజయవంతంగా జరిగాయని, మహాసభలో 32 కీలక తీర్మానాలు ఆమోదించామని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ తెలిపారు.సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర కోశాధికారి మూడ్ శోభన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు కూడా పాల్గొన్నారు.మహాసభలో 93 మంది సభ్యులతో కొత్త రాష్ట్ర కమిటీని, 29 మంది ఆఫీస్‌బేరర్లను ఎన్నుకున్నట్లు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుడిగా పోతినేని సుదర్శన్ రావు, ప్రధాన కార్యదర్శిగా తీగల సాగర్, కోశాధికారిగా మూడ్ శోభన్ ఎన్నికైనట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పలు తీర్మానాలు ఆమోదించామని తెలిపారు. శాస్త్రీయ వ్యవసాయ ప్రణాళిక అమలు, గిట్టుబాటు ధరల కల్పన, పంటల బీమా పథకం,




రుణమాఫీ చట్టం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, కౌలు రైతులకు రక్షణ, మహిళా రైతులకు హక్కులు, వ్యవసాయ యాంత్రీకరణ, మార్కెట్ సంస్కరణలు వంటి అంశాలు ప్రధానంగా ఉన్నాయని చెప్పారు.అలాగే పామాయిల్, మిర్చి, పసుపు, మామిడి రైతుల సమస్యల పరిష్కారం, గిడ్డంగుల ఏర్పాటు, సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 28 నుంచి మే 5 వరకు పంటల కొనుగోలు కేంద్రాలను సందర్శించచన ున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలుపై ప్రచారం, కౌలు రైతులకు హక్కు పత్రాల కోసం ఆందోళనలు, అటవీ హక్కుల చట్టం అమలుపై ఏజెన్సీ ప్రాంతాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు. పాల రైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించి, లీటరుకు రూ.5 ప్రోత్సాహకం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు లెల్లెల బాలకృష్ణ, ఉడతా రవీందర్ పాల్గొన్నారు.

# కొడకండ్లలో చలివేంద్రం-- ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ




**తెలుగు గళం న్యూస్ కొడకండ్ల, ఏప్రిల్ 27**
మండుతున్న ఎండల నడుమ ప్రయాణికులకు ఉపశమనం కల్పించే ఉద్దేశంతో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొడకండ్ల బస్టాండ్ వద్ద చలివేంద్రం కార్యక్రమం కొనసాగుతోంది. గత పది రోజులుగా సాగుతున్న ఈ సేవలో భాగంగా సోమవారం చల్లని మజ్జిగను ప్రయాణికులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి కొడకండ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్ తమ్ముడు ఉపేందర్, వారి సహధర్మచారిణి శ్యామల దంపతులు ముంబాయిలో నుంచే స్పందించి ఆర్థిక సహాయం అందించారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో చల్లని మజ్జిగ అందుకోవడంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ పెదపుడి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా గమనించి ముందుకు వచ్చి సహాయం చేసిన ఉపేందర్ దంపతులను అభినందించారు. వారి సహకారం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొంటూ, ఫౌండేషన్ తరఫున వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# జనగామ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన రైతు సంఘం నాయకులు





**తెలుగు గళం న్యూస్ జనగామ, ఏప్రిల్ 27** జనగామ మండలంలోని మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం అసహ్యకరమని తీవ్రంగా విమర్శించారు.గత నెల రోజులుగా జనగామలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సరిగా పనిచేయకపోవడంతో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అప్పుల భారంతో రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని పేర్కొన్నారు.రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, రవాణా సౌకర్యం కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని, రైతుల ఆగ్రహం రోజురోజుకు పెరుగుతోందని అన్నారు.వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించి, లారీలు మరియు అవసరమైన సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే, మార్కెట్ యార్డులో ధాన్యం ఎండబోసుకున్న వివిధ గ్రామాల రైతుల ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని కోరారు. లేని పక్షంలో 100 మంది రైతులతో కలిసి 100 బస్తాల ధాన్యాన్ని జనగామ చౌరస్తాలో ఎండబెట్టి భారీ నిరసన చేపడతామని హెచ్చరించారు.ఇంకా స్పందన లేకపోతే రోడ్ల దిగ్బంధం, ధర్నాలు వంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వం మేల్కొనే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్యతో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# వడ్లకొండ గ్రామంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెలుగు గళం న్యూస్,పర్వతగిరి/ ఏప్రిల్27**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో భారత రాష్ట్ర సమితి పార్టీ 26వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు పట్టపురం వెంకట్ రాజు ఆధ్వర్యంలో సోమవారం పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ ఆమడగాని రాజు యాదవ్, ప్రస్తుత సర్పంచ్ డెక్క సునీత - కుమారస్వామి హాజరయ్యారు.పార్టీ శ్రేణులతో కలిసి గ్రామ అధ్యక్షులు పట్టపురం వెంకట్ రాజు బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భమైన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని, అధికారంలో ఉన్నప్పుడు హామీలు ఇవ్వకుండానే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కెసిఆర్ ది అని గుర్తు చేశారు. స్వరాష్ట్రం కోసం స్వరాష్ట్రంలో



ఏర్పాటైన పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని, మళ్లీ తెలంగాణను అభివృద్ధిలోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ డెక్క సునీత-కుమారస్వామి, మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్, మాజీ రైతుబంధు అధ్యక్షులు తక్కలపల్లి సంపత్ రావు, బాబురావు, జుట్టు కొండ పెద్ద నరసయ్య, చిన్న నరసయ్య, నాగన్న, పొడిశెట్టి దేవేందర్, కోదాటి దేవేందర్ రావు, రవి, పట్టాపురం ఎల్లగౌడ్, పల్లె ప్రకాష్, ఉప్పలయ్య, సురేష్, లావణ్య, భాగ్యలక్ష్మి, రాకేష్ మరియు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఎస్ పాలెం లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం”




**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్27(తెలుగుగళం) న్యూస్:** మండలం సదాశివునిపాలెం గ్రామంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు మందపాటి సూర్య ప్రకాశ్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుంబూరు దామోదర్ రెడ్డి, కాల్నేని వెంకటేశ్వరరావులు పాల్గొని పార్టీ అభివృద్ధి, భవిష్యత్ కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కారయ్రక్రమంలో:దుబ్బాక చందు, ముసిపట్ల సాంబశివరావు, సాకి శ్రీనివాసరావు, కిష్టా శివ ప్రసాద్, గుడే నాగేష్, కోటమర్తి నాగేసు, అన్నెపు వెంకటేష్, బండి రాంబాబు, కర్నాటి భద్రం తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# చెన్నాపూర్‌లో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ గారు ఎగురవేసిన గులాబీ జెండా నేడు తెలంగాణ ప్రగతికి, ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు బండి రంజిత్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు జూపక శ్రీనివాస్ మాట్లాడుతూ.. అసాధ్యమనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సుసాధ్యం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేనని కొనియాడారు. 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత రాష్ట్రాన్ని సాధించి, గత పదేళ్లలో అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ గారి నాయకత్వం తెలంగాణకు శ్రీరామ రక్ష అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోడిమాల రవి, సోషల్ మీడియా కన్వీనర్ వంగరి శంకర్, మాచపాక తిరుపతి, మాచపాక కిరణ్, వంగరి మహేందర్, ఒన్నాల శంకర్, చెక్క భద్రయ్య, కోడిమాల దేవేందర్, ముప్పు అనిల్ పాల్గొన్నారు. అలాగే యూత్ అధ్యక్షులు కోడిమాల విజేందర్, కోడిమాల శ్రీకాంత్ (బాలరాజ్), ఒన్నాల రామకృష్ణ, తౌటు కిషన్, ఇతర పార్టీ శ్రేణులు, గ్రామస్థులు పాల్గొని "జై తెలంగాణ – జై కేసీఆర్" అంటూ నినాదాలు చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ పాండురంగనాథస్వామి కళ్యాణ మహోత్సవం







**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్,మే 27**
స్టేషన్ ఘనపూర్ మండలం పాంనూర్ గ్రామంలో శ్రీ రుక్మిణి దేవి సత్యభామ పాండురంగనాథస్వామి కళ్యాణోత్సవం జరిగింది.మూడు రోజుల నుండి ఉత్సవాలు జరుగుతున్నాయి. 25వ తేదిన రాత్రి 8 గంటలకు తోళ్ళక్కం ప్రారంభించారు.26వ తేది దశమి నాడు ఉదయం 9 గంటలకు ప్రభంద సేవాకాలం, తీర్థప్రసాద గోష్ఠి జరిగింది.27వ తేదిన ఏకాదశి ఉదయం 9 గంటలకు ఉత్సవ మూర్తుల ఎదురుకోళ్ళు,మధ్యాహ్నం 12 గంటలకు రుక్మిణి సత్యభామ పాండురంగనాథస్వామి వారి కళ్యాణోత్సవం జరిగింది.సాయంత్రం 6 గంటలకు గ్రామ వీధుల్లో ఉత్సవ మూర్తులకు ముత్యాల పల్లకిలో ఊరేగింపు జరిగింది.ఈ కళ్యాణ వేడుకలు పురోహితులు ఆరుట్ల సింగాచార్యులు,శేషాచార్యుల చేతుల మీదుగా అంగరంగ వైభవంగా జరిగాయి.శ్రీ పాండురంగనాథస్వామి ఆలయ చైర్మన్ బత్తిని రవి, వైస్ చైర్మన్ సముద్రాల సారంగం,ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి బుచ్చయ్య,కార్యదర్శి గట్టు బాబు,కోశాధికారి గట్టు యాదగిరి ఆద్వర్యంలో కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి.శ్రీ పాండురంగనాథస్వామి రుక్మిణి సత్యభామ కళ్యాణానికి పట్టు వస్త్రాలు , పుస్తెమట్టెలు భక్తులు అందజేశారు.అంగరంగ వైభవంగా జరిగిన ఈ కళ్యాణ వేడుకలలో చిన్నారులు నృత్యంతో భక్తులను అలరించారు.శ్రీ రుక్మిణి సత్యభామ పాండురంగనాథస్వామి కళ్యాణాన్ని చూడడానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కళ్యాణ వేడుకల అనంతరం వెంకటకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు అన్నదానం చేశారు.ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామ సర్పంచ్ పోలెపల్లి సంపత్ రెడ్డి,ఉప సర్పంచ్ తాళ్ళపల్లి జయ శివకుమార్, వివిధ మండలాల ప్రజలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
జాతీయ స్థాయిలో అత్యంత ప్రాధాన్యత కలిగిన నీట్ (2026) పరీక్షను జిల్లాలో ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో పోలీస్, విద్యా, రవాణా, వైద్య, అగ్నిమాపక శాఖల అధికారులతో ఆయన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే 3వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:20 గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన రెండు కేంద్రాల్లో మొత్తం 374 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని,ప్రశ్నపత్రాలను పోలీస్ భద్రత మధ్య తరలించాలని పోలీసు శాఖను ఆదేశించారు. కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు పరీక్ష రోజున మూసివేయాలని సూచించారు. అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని, విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా సరఫరా అందించాలని, మున్సిపల్ శాఖ తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి కేంద్రం వద్ద అంబులెన్స్, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య శాఖను, అత్యవసర సేవల కోసం అగ్నిమాపక వాహనాలను సిద్ధం చేయాలని ఫైర్ డిపార్ట్‌మెంట్‌ను సూచించారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి ఉదయం 11 గంటల నుండే అనుమతిస్తారని,నిబంధనల ప్రకారం అభ్యర్థులు తమతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను తప్పనిసరిగా తెచ్చుకోవాలని కోరారు. జిల్లాలో నీట్ పరీక్షలను ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఎస్పీ సంపత్ రావు, రవాణా అధికారి సంధాని, డీఈఓ రాజేందర్, నోడల్ అధికారి డాక్టర్ రమణా రావు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రేగొండ మండలంలో 'ఇంధన' కష్టాలు

- అన్నదాతల కంట కన్నీరు.. అస్తవ్యస్తంగా జనజీవనం!
- ఉమ్మడి మండలంలో తీవ్రమైన పెట్రోల్, డీజిల్ కొరత - స్తంభించిన వ్యవసాయ పనులు
- చేతికొచ్చిన పంటను కాపాడుకోలేక రైతుల ఆవేదన - నిలిచిపోయిన హార్వెస్టర్లు,ట్రాక్టర్లు
- కొరత లేదంటున్న అధికారులు.. ఖాళీగా దర్శనమిస్తున్న బంకులు
- పాలకుల నిర్లక్ష్యంపై జనం ఆగ్రహం






**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**
ఉమ్మడి రేగొండ మండలవ్యాప్తంగా నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరత సామాన్య ప్రజలను, ముఖ్యంగా రైతాంగాన్ని కోలుకోలేని దెబ్బతీస్తోంది.ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే తరుణంలో, ఇంధన సంక్షోభం అన్నదాతల పాలిట శాపంగా మారింది. పంట నూర్పిడి పనులు జోరుగా సాగాల్సిన సమయంలో డీజిల్ దొరకకపోవడంతో యాంత్రీకరణ మొత్తం మూలకు పడింది.యుద్ధప్రాతిపదికన సాగాల్సిన పనులు స్తంభన,ప్రస్తుత రోజుల్లో వ్యవసాయం పూర్తిగా యంత్రాలపైనే ఆధారపడి ఉంది. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు ఉంటేనే పనులు వేగంగా సాగుతాయి.అయితే,మండలంలోని పెట్రోల్ బంకుల వద్ద డీజిల్ నిల్వలు లేకపోవడంతో యంత్రాలు పొలాల్లోనే నిలిచిపోయాయి.అకాల వర్షాలు ఎప్పుడు కురుస్తాయో తెలియని పరిస్థితుల్లో, చేతికొచ్చిన ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు నానా తంటాలు పడుతున్నారు.పంటను నూర్పిడి చేయలేక, ఒకవేళ చేసినా ఆ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి ట్రాక్టర్లకు డీజిల్ లేక రైతులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారు."ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంటను కాపాడుకుంటే, ఇప్పుడు ప్రభుత్వ వైఫల్యం వల్ల పంటను అమ్ముకోలేకపోతున్నాం" అని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**సామాన్యుల తిప్పలు.. ఆగిపోయిన రాకపోకలు:**
పెట్రోల్ కొరత ప్రభావం సామాన్య ప్రజలపై కూడా తీవ్రంగా ఉంది. అత్యవసర పనుల నిమిత్తం వెళ్లే వాహనదారులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు పెట్రోల్ కోసం బంకుల వద్ద గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. బంకు యాజమాన్యాలు 'నో స్టాక్' బోర్డులు పెడుతుండటంతో వాహనదారులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోతున్నారు. కొన్నిచోట్ల లీటరు పెట్రోల్ కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది.

**అధికారుల ప్రకటనలు కంటితుడుపు చర్యలేనా?:**
జిల్లా యంత్రాంగం,సరఫరా శాఖ అధికారులు జిల్లాలో ఇంధన కొరత లేదని,నిల్వలు సరిపడా ఉన్నాయని ప్రకటనలు విడుదల చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంది.అధికారుల మాటలకు,వాస్తవ పరిస్థితులకు పొంతన లేకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కృత్రిమ కొర త సృష్టించి బ్లాక్ మార్కెట్ చేస్తున్నారా? లేక సరఫరాలోనే లోపం ఉందా? అన్నది స్పష్టం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించాలి
అధికార వర్గాలు తక్షణమే జోక్యం చేసుకొని, మండలంలోని అన్ని బంకులకు నిరంతరాయంగా ఇంధన సరఫరా జరిగేలా చూడాలని రేగొండ మండల ప్రజలు, రైతులు కోరుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన డీజిల్ పంపిణీ చేయకపోతే పంట మొత్తం పొలాల్లోనే పాడయ్యే ప్రమాదం ఉందని, తద్వారా తాము తీరని అప్పుల ఊబిలో కూరుకుపోతామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పర్వతగిరిలో పెట్రోల్ లేక వాహనదారులు ఇబ్బందులు

- పౌర సరఫరాల శాఖ తక్షణమే స్పందించాలి



**తెలుగు గళం న్యూస్, పర్వతగిరి / ఏప్రిల్ 27**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని పెట్రోల్ బంకుల్లో గత రెండు రోజులుగా పెట్రోల్ కొరత తీవ్రంగా ఏర్పడింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పలు బంకుల వద్ద 'పెట్రోల్ లేదు' బోర్డులు కనిపిస్తుండగా, దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు నిరాశతో వెనుదిరుగుతున్నారు.అత్యవసర పనులు, ఆసుపత్రి అవసరాల కోసం వెళ్లాల్సిన ప్రజలు పక్క మండలాలకు వెళ్లి ఇంధనం తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ కొరత కారణంగా ఆటో, బైక్ డ్రైవర్లు ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్టాక్ లేదని బంకు యజమానులు చెబుతున్నప్పటికీ, సరఫరాలో జాప్యం ఎందుకు జరుగుతుందో స్పష్టత లేకపోవడం ప్రజల్లో అనుమానాలకు దారి తీస్తోంది.వెంటనే పెట్రోల్ సరఫరా పునరుద్ధరించాలి. స్టాక్ కొరతకు గల కారణాలను అధికారులు వెల్లడించాలి. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, న్యాయ ధరలకు అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. పౌర సరఫరాల శాఖ, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# భూపాలపల్లిలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

- జెండా ఆవిష్కరించిన గండ్ర జ్యోతి






**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగాయి.బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పార్టీ జెండాను ఎగరవేసి వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ.. 2001లో 'మన నీళ్లు, మన నిధులు, మన నియామకాలు' అనే నినాదంతో కేసీఆర్ గారు ప్రారంభించిన పోరాటం తెలంగాణ చరిత్రను మార్చివేసిందన్నారు. 14 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమం, ఆమరణ నిరాహార దీక్షతో కేంద్రం మెడలు వంచి స్వరాష్ట్రాన్ని సాధించిన యోధుడు కేసీఆర్ అని కొనియాడారు. పదేళ్ల పాలనలో తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణకు కేసీఆర్ రే శ్రీరామ రక్ష అని అభివర్ణించారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణం, 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో వ్యవసాయాన్ని పండుగ చేశారని గుర్తు చేశారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాల ద్వారా తాగు, సాగు నీటి కష్టాలను తీర్చారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ.. రేవంత్ రెడ్డి సర్కార్ బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు. సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు దుర్మార్గమని, సింగరేణి కార్మికుల హక్కుల సాధన కేవలం కేసీఆర్ నాయకత్వంలోని టీబీజీకేఎస్ తోనే సాధ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ పట్టణ అధ్యక్షులు,మాజీ చైర్మన్లు,యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిజిటల్ జనగణనకు ఖమ్మం జిల్లా సిద్ధం... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

- స్వీయ నమోదు ద్వారా ఖచ్చితమైన సమాచారం -- ప్రజలు చురుకుగా పాల్గొనాలి
- సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు
- ప్రభుత్వం-ప్రజల మధ్య వారధిగా మీడియా పాత్ర కీలకం




**ఖమ్మం,ఏప్రియల్27(తెలుగు గళం)న్యూస్ :**
జిల్లాలో జన గణనను డిజిటల్ విధానంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టరెట్ లో జనగణన పై కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ 2017 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన తాను భూపాలపల్లి, జగిత్యాల, ములుగు జిల్లాల్లో పనిచేసి ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు.లి జిల్లాలో ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన వారికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ముఖ్యంగా స్వీయ నమోదు (సావశ్రీట జుఅబఎవతీఞఅశీఅ) ద్వారా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని ప్రజలను కోరారు. జన గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశ హౌస్ లిస్టింగ్ లో స్వీయ గణన ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2,651 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించామని, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, 800 జనాభా ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియ కోసం 2,669 మంది ఎన్యుమరేటర్లు, 485 మంది సూపర్వైజర్లను (రిజర్వ్‌తో సహా) నియమించామని తెలిపారు. స్వీయ నమోదు కోసం పోర్టల్‌లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు. నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, ఒకసారి నమోదు చేసిన తరువాత సవరణకు అవకాశం ఉండదని సూచించారు. నమోదు చేసిన మొబైల్ నంబర్‌కు 11 అంకెల సంఖ్య వస్తుందని, ఆ సంఖ్యను ఎన్యుమరేటర్‌కు అందజేయాలని తెలిపారు. ఏవైనా తప్పులు ఉంటే ఎన్యుమరేటర్ ద్వారా మాత్రమే సవరించుకోవచ్చని స్పష్టం చేశారు. డిజిటల్ విధానంలో జరుగుతున్న ఈ జనగణనలో డేటా గోప్యతకు పూర్తి భద్రత ఉంటుందని, స్వీయ నమోదు ద్వారా వేగవంతంగా, ఖచ్చితమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని చెప్పారు. జన గణన 2027 కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, స్వీయ నమోదు చివరి తేదీ మే 10 అని తెలిపారు. సాధారణంగా నివసించే ప్రదేశంలోనే ప్రజలు నమోదు కావాలని సూచించారు.ఈ రోజు ఉదయం ఉప ముఖ్యమంత్రి స్వీయ నమోదు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం, ప్రజల మధ్య మీడియా వారధిగా కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.వేసవి చర్యల ప్రణాళిక అమలు గురించి మాట్లాడుతూ, జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల కోసం ప్రధాన ప్రాంతాల్లో తాగునీరు, ాాా ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, వేడి ప్రభావం తగ్గించేందుకు అవసరమైన సూచనలు ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు.ఆరోగ్యం, విద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఫీల్డ్ స్థాయి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఈ రోజు 110 లోడ్లు జిల్లాకు చేరాయని తెలిపారు. సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, లాజిస్టిక్ సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి:అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

- ఐడీఓసీలో ప్రజావాణి--73 దరఖాస్తుల స్వీకరణ
- వచ్చే సోమవారానికల్లా పెండింగ్ ఫైళ్లు క్లియర్ చేయాలని ఆదేశం



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి,సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజావాణికి ప్రజలు ఎంతో ఆశతో సుదూర ప్రాంతాల నుండి వస్తారని, వారి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఏమాత్రం జాప్యం చేయకూడదని స్పష్టం చేశారు. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో మొత్తం 73 దరఖాస్తులు అందినట్లు ఆయన తెలిపారు.వీటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేస్తూ, పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం వివిధ శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ఆయన సమీక్ష నిర్వహించారు. పాత దరఖాస్తులన్నింటినీ వచ్చే సోమవారం నాటికి పరిష్కరించి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని, ప్రతి అధికారి ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,ఆర్డీఓ హరికృష్ణతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుండి జిల్లాలో 'చిల్డ్రన్స్ వీక్'

- వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ అశోక్ కుమార్
- మే 2 వరకు మహిళా,బాలల సంరక్షణపై విస్తృత అవగాహన
- షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా యంత్రాంగం



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
జిల్లాలో బాలల సంరక్షణ, మహిళా శ్రేయస్సు,యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచడమే లక్ష్యంగా ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు 'జిల్లా స్థాయి కార్యాచరణ'ను అమలు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ప్రకటించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'చిల్డ్రన్స్ వీక్' వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు, పోక్సో చట్టం, బాలకార్మిక వ్యవస్థపై ప్రజల్లో చైతన్యం తేవడమే ఈ వారం రోజుల కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి:ఏప్రిల్ 28 మండల స్థాయిలో టీనేజ్ గర్భధారణలు, బాలికలు ఇంటి నుండి పారిపోయే కేసులపై అవగాహన మరియు కౌన్సెలింగ్.ఏప్రిల్ 29 ఐడీఓసీలో విద్యార్థులు, తల్లిదండ్రులకు 'సైబర్ భద్రత – సురక్షిత ఇంటర్నెట్'పై అవగాహన.ఏప్రిల్ 30 అనాథలు, సంరక్షణ అవసరమున్న పిల్లల గుర్తిరు కోసం మండల స్థాయిలో సర్వే.
మే 01 ఐడీఓసీలో దత్తత మరియు ఫోస్టర్ కేర్ పై అవగాహన,హెల్ప్ డెస్క్ ఏర్పాటు.
మే 02 జిల్లా కేంద్రంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ మరియు విద్యార్థులతో ప్రతిజ్ఞ.
వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. జిల్లా ప్రజలు, యువత ఈ అవగాహన సదస్సుల్లో పాల్గొని బాలల రక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పీ నరేష్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి, డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్, డీఈఓ రాజేందర్, ఆర్డీఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దురాక్రమణ యుద్ధభారాలకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకైఉద్యమిద్దాం

- 140 వ మే డే ను విజయవంతం చేయాలని పోస్టర్స్ ఆవిష్కరణ
- టి యు సి ఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్




**సత్తుపల్లి, ఆర్ సి,ఏప్రియల్ 27 (తెలుగుగళం) న్యూస్:**
అమెరికా సామ్రాజ్యవాద దేశం ఇజ్రాయిల్ తో జతకట్టి ఇరాన్ పై అన్యాయంగా యుద్ధం చేస్తుందని పశ్చిమాసియా దేశాలలోని ఆయిల్ సంపదపైన రిఫైనరీల పైన ఖనిజ వనరుల పైన ఆధిపత్యం కోసం ఆయుధ పరిశ్రమల లాభాల కోసం యుద్ధాన్ని చేపట్టి అనేక పరిశ్రమల మూసివేతకు విధ్వంసానికి కారణమైందని దీనికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉన్నదని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ కార్మికులకు పిలుపునిచ్చారు.140 వ మే డే సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాద దేశాలకు సంక్షోభాన్ని ప్రపంచ దేశాల మీదకి మళ్లించటం అంటే ఇదేనేమోనని యుద్ధానికి కాలు దువ్వి ప్రపంచ ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదం దురాక్రమణ యుద్ధభారాలను యుద్ధోన్మాద చర్యలను కార్మిక వర్గం ఖండించాలని దీనికి తోడ్పాటు ఇస్తున్న దేశాల లొంగుబాటు వైఖర్లను వ్యతిరేకించాలని, మోడీ ప్రభుత్వం యుద్ధాన్ని సాకుగా చూపించి గ్యాస్ ,పెట్రోల్, డీజిల్ నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి కార్మిక వర్గంపై పెనుభారాన్ని మోపుతున్నదని అన్నారు. భారత దేశ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చిందని పని గంటల పెంపు సమ్మె హక్కును కాలరాస్తూ అతి తక్కువ వేతనాలతో కార్మిక వర్గంతో పనిచేయిస్తూ భారతదేశ కార్మిక వర్గాన్ని మరింత శ్రమ దోపిడీ చేయడానికి లేబర్ కోడ్ల ద్వారా మార్పు చేపట్టిందని అన్నారు. 140 వ మేడేను పురస్కరించుకొని భారత కార్మిక వర్గం తెలంగాణ రాష్ట్రంలోని యుద్ధ భారాలను ఆపాలని ఉద్యోగాలలో కోత విధిస్తూ ధరలను విపరీతంగా పెంచుతూ కార్మిక వర్గ బతుకులను అతలాకుతలం చేస్తూ కుటుంబాల సంక్షోభానికి నడుస్తున్న పరిస్థితులపైపోరాడాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి, పి వెంకటేష్, సిహెచ్ వెంకటేష్ ఎస్.కె బాజీ, నాగేంద్ర, సతీష్, రామకృష్ణ, రాంబాబు, మారేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ గౌడ్ బలిదానం వృధా కాలేదు

- శంకర్ గౌడ్ బలిదానంతోనే ప్రభుత్వం దిగి వచ్చి ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు నెరవేరాయి
- ఆర్టీసీ ఉద్యమ చరిత్రలో శంకర్ గౌడ్ త్యాగం వెలకట్టలేనిది
- ఆర్టీసీ సమ్మె పై స్పందించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు
- శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి





**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 27**
వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ఆర్ టి సి డిపో వద్ద ఆత్మ బలిదానం చేసుకున్న కోలా శంకర్ గౌడ్ కుటుంబాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరంజన్, బీసీ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్ లు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్టీసీ సమ్మె విజయవంతం కావడం కార్మికుల డిమాండ్లు ప్రభుత్వం పరిష్కారానికి ముందుకు రావడం శంకర్ గౌడ్ బలిదానం వల్లనే సాధ్యమైందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇటీవల ఆర్టీసీ సమ్మె సందర్భంగా మొదటగా నర్సంపేట డిపో వద్ద శంకర్ గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం ముత్తోజిపేట గ్రామంలో శంకర్ గౌడ్ కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యమంలో శంకర్ గౌడ్ బలిదానం వృధా కాలేదని, ఆయన బలిదానంతోనే రాష్ట్ర ప్రభుత్వం బెంబేలెత్తి ఆర్టీసీ జేఏసీ పెట్టిన అన్ని డిమాండ్లను పరిష్కరించడానికి ముందుకు వచ్చి జేఏసీతో చర్చించి చర్చలను ఫలప్రదం చేసిందని ఆయన తెలిపారు. ఆర్టీసీ సమ్మెను విజయవంతం చేయడంలో బీసీ కార్మికులే అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారని ఇందుకు శంకర్ గౌడ్ త్యాగమే సాక్ష్యం అని ఆయన అన్నారు. ఆర్టీసీ సమ్మెను నివారించి జేఏసీతో చర్చించి కార్మికుల డిమాండ్ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఇదే సమయంలో కాగితాల రూపంలో కాకుండా ఆచరణలో అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలనీ, ఇంటి స్థలం తో పాటు ఇంటి నిర్మాణం చేపట్టాలని వారి కుటుంబ సభ్యులకు తక్షణమే ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకముందు తెలంగాణలో ఏ ఉద్యమంలోనైనా శంకర్ గౌడ్ లాగా ఎవరు కూడా బలిదానాలు చేసుకో వద్దని బలిదానాల ద్వారా పేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని బలిదానాలు బహుజనులు చేసుకుంటే అధికారం అగ్రకులాలు అనుభవిస్తున్నారని ఇది బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు గమనించాలని ఆయన కోరారు. ఇక తెలంగాణలో శంకర్ గౌడ్ బలిదానమే చివరిది కావాలని బీసీలు చేయాల్సింది బలిదానాలు కాదని బరిగీసి కొట్లాడి హక్కులు సాధించుకోవాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి నిరంజన్ మాట్లాడుతూ శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వంతో పాటు ఆర్టీసీలోని కార్మిక సమాజం అండగా నిలబడాలని అందుకు అనుగుణంగా తమ వేతనాలు నుండి కొంతమేరకు శంకర్ గౌడ్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని ఆర్టీసీ ఉద్యోగులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు బండి స్వామి, కృష్ణ, గడ్డం యాదగిరి, శ్రీనివాస్, ఉపేందర్, బీసీ ఆర్ టి సి ఉమ్మడి వరంగల్ జిల్లా రీజినల్ అధ్యక్షులు గొలనకొండ వేణు, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరు రవి ముదిరాజ్, జిల్లా కార్యదర్శులు గొడిశాల అశోక్ గౌడ్, సంగెం రమేష్, జిల్లా యూత్ అధ్యక్షుడు కదారి సురేష్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజ్, బీసీ ఆర్టీసీ వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల రవి, బీసీ ఆర్టీసీ నర్సంపేట డిపో అధ్యక్ష కార్యదర్శులు కందికొండ మోహన్, బొడిగె రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిశెట్టి రంగయ్య, గూడూరు మండల అధ్యక్షుడు పాపని శ్రీనివాస్, కార్యదర్శులు శీరంశెట్టి రాజేందర్ పెరక, గాండ్ల శ్రీనివాస్, వరుణ్ లతో పాటు బీసీ సంఘం నాయకులు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలి



**తెలుగు గళం న్యూస్, గార్ల / ఏప్రిల్ 28,** మహబూబాబాద్ జిల్లా : మేడే దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జరిగే మేడే దినోత్సవ ర్యాలీలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మేడే ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్ కోరారు. మేడే ఉత్సవాల సన్నాహాక సభలలో భాగంగా భవన నిర్మాణ కార్మికుల అడ్డ వద్ద సోమవారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు, పోరాటాలను స్మరించుకుంటు జరిగే మేడే ఉత్సవలలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో భవన నిర్మాణ కార్మికుల యూనియన్ నాయకులు జడ శ్రీను, షేక్ మౌలానా,తాళ్లూరి రవీందర్, బడుగుల వెంకన్న, సత్యం మేస్త్రి,లల్లూ మేస్త్రి, సుతారి మేస్త్రి లు, సుతారి కూలీ కార్మికులు పాల్గొన్నారు

# మన ముంగిట్లో శాస్త్రవేత్తలు"



**వేంసూరు,ఏప్రియల్27(తెలుగు గళం) న్యూస్:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు వ్యవసాయ శాఖ వారి సమన్వయం తో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని 27-04-2026 నుండి 23-05-2026 వరకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లా వేంసూరు మండలం వి.వెంకటాపురం గ్రామంలో సోమవారం నాడు నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట శాస్త్రవేత్తలు డా. ఎ. శ్రీజన్ మరియు డా. శ్రవన్ రైతులకు మోతాదుకు మించి యూరియా వాడకాన్ని నివారించడం, పురుగు మందుల మోతాదుకు మించి వాడకాన్ని నివారించడం, పంట మార్పిడి, మార్కెట్ డిమాండ్ ఆధారంగా వరి రకాల, సాగు నీటి వినియోగాన్ని తగ్గించడానికి నీటి ఆదా పద్ధతులు, సేంద్రియ పద్ధత ఓలు మొదలైన వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని గౌరవనీయ సర్పంచ్ శ్రీమ తి సాధు లక్ష్మి, ఉపసర్పంచ్ పాల గంగాధర రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి పచ్చల రామ్మోహన్ అధ్యక్షత వహించి ప్రభుత్వ పథకాల గురించి రైతులకు వివరించారు. వీరితో పాటు మండల పశువైద్యాధికారి రాజశేఖర్ సబ్సిడీలో అందుబాటులో ఉన్న పశుగ్రాస జొన్న విత్తనాల గురించి వివరించారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## మాజీ ఎంపీపీ లునవత్ కమల- పంతులు కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**తెలుగు గళం న్యూస్,పర్వతగిరి/ఏప్రిల్ 27**

వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలం, అన్నారం పెద్దతండాకు చెందిన మాజీ ఎంపీపీ లునవత్ పంతులు తండ్రి కీ"శే లునవత్ ధన్ సింగ్ ఇటీవల పరమపదించారు. ఈ విషాద వార్త తెలిసి,వారి నివాసానికి వెళ్లి,ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు.ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు. ఎనుమాముల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఏదుదొడ్ల జితేందర్ రెడ్డి,డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్, పర్వతగిరి మాజీ ఏసీఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్,సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్,రాయబారపు వివేక్,జనార్దన్ రెడ్డి,మండల కోశాధికారి దబ్బేట నరేష్,సోషల్ మీడియా చిన్నపెల్లి అజయ్ తదితరులు ఉన్నారు.

## సారీ ఫంక్షన్‌లో చి. శ్రీవిద్యను ఆశీర్వదించిన బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ బృందం



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 27**

వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు చెన్నమల్ల కవిత - రాజేందర్‌ల కూతురు చి.శ్రీవిద్య సారీ ఫంక్షన్ హనుమకొండ భీమారంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్‌తో పాటు ఫౌండేషన్ సభ్యులు హాజరై చి.శ్రీవిద్యకు వారి కుటుంబ చిత్రపటాన్ని బహుకరించి ఆశీర్వదించారు.అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ "బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ అంటే ఒక సంఘం కాదు,ఇది ఒక కుటుంబం. కష్టసుఖాలను పంచుకునే వేదిక" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వెల్దండి మధు, పంతంగి భాస్కర్,రామకృష్ణ, రవీందర్, కిరణ్, దండు రాజేందర్, చింతల విజేందర్, నరేందర్‌తో పాటు మిత్రులు, బంధువులు పాల్గొన్నారు.

## మరిపెడ నూతన ఎస్సైగా గంద్రతి సతీష్ బాధ్యతల స్వీకరణ

**తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా.**




మహబూబాబాద్ జిల్లా మరిపెడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా గంద్రతి సతీష్ ఈ రోజు బాధ్యతలు స్వీకరించారు. అధికారిక పత్రాలపై సంతకాలు చేసి విధుల్లో చేరిన ఆయన మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.,ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందిస్తామని, ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతామని స్పష్టం చేశారు.మండలం లోని ప్రజలు శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా పోలీసువారికి సహకారం అందించాలని వారి సూచనలు పాటించాలని కోరారు.

# వేసవి సెలవుల్లో విద్యార్థులకు 'మట్టా' కానుక: రెండో ఏడాది ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ ప్రారంభం చేసిన దయానంద్








**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్27(తెలుగుగళం)న్యూస్:**వేసవి సెలవులను విద్యార్థులు వృధా చేయకుండా, వారిలో నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో "మన సత్తుపల్లి - మన మట్ట" ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు. సత్తుపల్లి పట్టణంలోని శిక్షణా కేంద్రంలో విజినరీ డైరెక్టర్ జొన్నలగడ్డ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మట్టా దయానంద్ విజయకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు.గతేడాది ఘన విజయం - ఈ ఏడాది మరింత ఉత్సాహం:ఈ సందర్భంగా మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ, గత వేసవిలో నిర్వహించిన స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులకు విద్యార్థుల నుండి అనూహ్య స్పందన లభించిందని, వందలాది మంది విద్యార్థులు ఇంగ్లీష్‌పై పట్టు సాధించి విజయవంతమయ్యారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా ఈ ఉచిత శిక్షణను కొనసాగిస్తున్నామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:
ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేసేందుకు పలువురు ముఖ్యులు పాల్గొన్నారు.గాదే చెన్నారావు (సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు)గాదే నరసింహారెడ్డి (నవ భారత్ డిగ్రీకళాశాల చైర్మన్)కంచపోగు గోపాలరావు (విషనరీ డైరెక్టర్)ఖమ్మపాటి రామకృష్ణ మరియు ఇతర నాయకులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నిబద్ధతతో జనగణన పూర్తి చేయాలి:మండల ఛార్జ్ ఆఫీసర్ హేమలత

**- కొత్తపల్లిగోరి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎన్యూమరేటర్లు,సూపర్వైజర్లకు శిక్షణ**





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లిగోరి**

దేశ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలు జనగణనపైనే ఆధారపడి ఉంటాయని,అందుకే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు అత్యంత నిబద్ధతతో సర్వే నిర్వహించాలని మండల ఛార్జ్ ఆఫీసర్ హేమలత పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లకు మూడవ దశ జనగణన శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు సాగే ఈ శిక్షణా శిబిరంలో ఇండ్ల జాబితా తయారీ, ఇండ్ల గణన ప్రక్రియపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో వివరాల సేకరణలో ఎలాంటి తప్పులు దొర్లకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఉపయోగించాలో వివరించారు.మండల విద్యాధికారి రాజు మాట్లాడుతూ.. జనాభా లెక్కల సేకరణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్ కల్పనా కుమారి, టెక్నికల్ అసిస్టెంట్ రఘు, ప్రవీణ్ కుమార్ లు శిక్షణ ఇచ్చారు. ఈ శిబిరంలో సీనియర్ అసిస్టెంట్ జోష్న, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,సూపర్వైజర్లు,ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

# 48 డివిజన్లో ఘనంగా BRS పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం

**జెండా ఆవిష్కరణ చేసిన కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు**





**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం ఏప్రిల్ 28, ఖమ్మం జిల్లా:**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసే లక్ష్యంతో ఆవిర్భవించిన బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేసి తెలంగాణ గీతాన్ని ఆలపించి కార్యకర్తలకు, నాయకులకు, పార్టీ అభిమానులకు శుభాకాంక్షలు తెలియపరుస్తూ స్వీట్స్ పంచారు. ఈ ఆవిర్భవ దినోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్పొరేటర్ తోట మాట్లాడుతూ తెలంగాణ ప్రజల 60 సంవత్సరాల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని ఆ దిశగా తెలంగాణ రాష్ట్ర లక్ష్యంతో 2001 ఏప్రిల్ 27వ తారీఖున మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు దీ=గా పార్టీని స్థాపించి ప్రత్యేక రాష్ట్ర లక్షణ సాధనగా అలుపెరుగని పోరాటం చేశారని. వారి పోరాట ఫలితమే ఈనాటి మన తెలంగాణ రాష్ట్రమని తమ పోరాటంతో భారత చిత్రపటంలో 29వ రాష్ట్రంగా నాంది పలికిన మహనీయులు కేసీఆర్ గారు అని అటువంటి నాయకులు స్థాపించిన ఈ పార్టీ 26 వసంతాలు పూర్తి చేసుకోవటం తెలంగాణ బిడ్డగా ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ రోజు అని కొనియాడారు. ఈ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, తోట రమేష్ ఢ టీం కిషన్ నాయక్,బాబా, వేల్పుల శ్రీనివాస్, రెడ్డి, చింటూ, బాబీ,ప్రభాకర్, రియాజ్, రవీందర్, వీరందర్, నిరంజన్, శ్రీను,
గురు స్వామి మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు

# ప్రారంభోత్సవాలు తప్పబి కొనుగోలు ఏవి?

**- ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం తీవ్ర జాప్యం.**

**- జూలకంటి రంగారెడ్డి మాజీ MLA,**

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు"**

**మధిర, ఏప్రియల్27 (తెలుగుగళం) న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని మాటలు చెబుతున్నారు తప్ప ఆచరణలో తీవ్రమైన ఆలస్యం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి స్థానిక వ్యవసాయ మార్కెట్ లోని ధాన్యం రైతులను కలసి మాట్లాడి పరిస్థితులను తెలుసుకొని తెలియజేశారు.
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గ కేంద్రంలో ధాన్యం రైతులు తమ పంటను ఆరబోసి వారాలు గడుస్తున్న ఇంతవరకు ఒక్క గింజను కూడా కొనుగోలు చేయలేదని ధాన్యమును ఇక్కడి నుండి తరలించలేదని రైతులు రోజువారి మారుతున్న వాతావరణ పరిస్థితులు దృశ్య వ్యవసాయ మార్కెట్ లో పడిగాపులు కాయటం జరుగుతుందని అన్నారు. రైతులు జూలకంటి రంగారెడ్డి ఎదుట వాపోయారు. గన్ని బ్యాగులు ఎప్పుడు వస్తాయో ఎప్పుడు కాటా వేస్తారో ఎప్పుడు లోడ్లను తరలిస్తారో ఎప్పుడు పంట డబ్బులు తమ అకౌంట్లో జమ అయితాయో అంతా అయోమయంగా ఉందని అన్నారు. రైతుల పట్ల ప్రభుత్వ పనితీరు ఇంత నిర్లక్ష్యంగా ఉండడం ఏమిటి అని ప్రశ్నించారు? ఉపముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లోని ఇలాంటి పరిస్థితి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి చెప్పనక్కరలేదని అన్నారు. పలు గ్రామాలలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తీసివేసి రైతులను నిరుత్సాహ పరుస్తున్నారని అన్నారు. ప్రభుత్వం



హామీ ఇచ్చినట్లు ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని గన్ని బ్యాగులను సప్లై చేయాలని కాటాలు వేయాలని కాటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలులో మరియు మొక్కజొన్నలు కొనుగోలులో అవసరం లేని షరతులు విధించి రైతులు అందరూ తమ పంటను అమ్ముకునేందుకు అవకాశాన్ని లేకుండా చేశారని అన్నారు ప్రభుత్వం నిర్దేశించిన బస్తాల సంఖ్య కంటే ఎక్కువగా పండించిన రైతులు తమ పంటను ఎక్కడ అమ్ముకోవాలని ప్రశ్నించారు? ఆన్లైన్ సమస్యలు పట్టాదార్ పాస్ బుక్ సమస్యలు కౌలు రైతుల సమస్యలు ఉన్న పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలి అని అన్నారు కాబట్టి వట్టి వాగ్దానాలు పక్కన పెట్టి వెంటనే రైతాంగం పండించిన పంటను షరతులు లేకుండా కొనుగోలు చేసి డబ్బులను ఎకౌంట్లో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలో ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో: సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పార్టీ డివిజన్ కార్యదర్శి మదుపల్లి గోపాలరావు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మరియు కిలారి సురేష్ మండవ పనింద్ర కుమారి రైతులు పాల్గొన్నారు.

# కార్మికుల కోసం, కడదాకా పోరాడిన వ్యక్తి పెద్దబ్బాయి... జూలకంటి రంగారెడ్డి

**మధిర,ఏప్రియల్27(తెలుగు గళం)న్యూస్:** కార్మికుల కోసం కర్షకుల కోసం తన నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకుపోవటం కోసం కడదాకా పోరాడిన వ్యక్తి ఆది వెంకటేశ్వర్లు ( పెద్దబ్బాయి) అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు.మధిరలో సోమవారం శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో ఆది వెంకటేశ్వర్లు ( పెద్దబ్బాయి) సంస్మరణ సభ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఆది వెంకటేశ్వర్లు మధిరలో కార్మికుల కోసం, ఎర్రజెండా కోసం, తను నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తుది శ్వాస వరకు పోరాడారని, గత 50 సంవత్సరాల నుండి మధిర పట్టణంలో బిల్డింగ్ రంగాన్ని అదేవిధంగా వివిధ కార్మిక సంఘాలను కార్మికుల సమస్యలను పరిష్కరించడంలోనూ కార్మికులను ఐక్యపరచడంలోనూ తన వంతు పాత్రను నిర్వహించారన్నారు. పెద్దబ్బాయి పెద్ద మనసున్న నాయకుడిగా, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పెద్దన్న పాత్రను పోషించేవాడు అన్నారు. ఎత్తిన జెండాలు దించకుండా కడదాకా తను నమ్మిన సిద్ధాంతం కోసం అందుబాటులో ఉండి పోరాటాలను నిర్వహించడంలోనూ, పోరాటంలో పాల్గొని తనవంతు పాత్రను పోషించేవాడు. ఈ రోజుల్లో అవకాశవాద





రాజకీయాలు, కార్పొరేట్ రాజకీయాలు, పార్టీల ఫిరాయింపులు , జరుగుతున్న కాలంలో ఆది వెంకటేశ్వర్లు తను నమ్మిన ఎర్రజెండా కిందే ఉండటం అనేది సామాన్యమైన విషయం కాదు. కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా మార్క్సిస్ట్ సిద్ధాంతం అనేది మరణం లేనిదని అట్లాంటి సిద్ధాంతాన్ని తుది శ్వాస వరకు నమ్మిన వ్యక్తి ఆది వెంకటేశ్వర్లు అని అట్లాంటి సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులు అన్నారు.ఈ కార్యక్రమంలో: సిపిఎం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు, దివ్వెల వీరయ్య, మందా సైదులు, ఎర్రిపాలెం బోనకల్ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, కిలారి సురేష్, సిపిఎం పార్టీ నాయకులు పాపినేని రామ నరసయ్య, మండవ పనింద్రకుమారి, పార్టీ నాయకులు మందడపు ఉపేంద్ర, తేలప్రోలు రాధాకృష్ణ, గుడిమెట్ల రజిత, నోముల మల్లాచారి, సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రిటైర్డ్ ఉద్యోగస్తులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, బిల్డింగ్ రంగ కార్మికులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీడ్ చట్టాలను వ్యతిరేకిస్తూ బంద్: పర్వతగిరి మండల డీలర్ల అసోసియేషన్ నిరసన




**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 27**
వరంగల్ జిల్లా :తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్, పెస్టిసైడ్, సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బంద్ కార్యక్రమానికి సంఘీభావంగా పర్వతగిరి మండల అసోసియేషన్ బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేసింది.ఫర్టిలైజర్ కంపెనీలు ఎఫ్ఓఎల్ విధానాన్ని అమలు చేయాలని యూరియా,డీఏపీలపై లింకింగ్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఈ బంద్ నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన సీడ్ చట్టాలను కూడా వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షుడు పుల్లూరు వెంకటేశ్వర్లు, కార్యదర్శి నరేందర్ రెడ్డి, సుధాకర్, జిల్లా కమిటీ మెంబర్ విజయరెడ్డి తో పాటు పర్వతగిరి మండల డీలర్లు అందరూ పాల్గొన్నారు.

# రామవరంలలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ఈ సందర్భంగా నర్సంపేట మండల మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కొడారి రవి మాట్లాడుతూ**






**తెలుగు గళం న్యూస్ రామవరం ఏప్రిల్ // 27**
నర్సంపేట మండలం రామవరం గ్రామంలో బి.ఆర్.స్ గ్రామపార్టీ అధ్యక్షులు జినుకల విజేందర్ మరియు నర్సంపేట మండల మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కొడారి రవి ఆధ్వర్యంలో బి.ఆర్.స్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన సుదీర్ఘ పోరాటాన్ని కేసీఆర్ నీ ప్రస్తావిస్తూ, ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేసిన 1969 ఉద్యమాన్ని ఉదహరించారు. కేసీఆర్ మరియు బి.ఆర్.స్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కేసీఆర్, బి.ఆర్.స్ కార్యకర్తలు మరియు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సమిష్టి కృషిని అభినందించారు. ప్రభుత్వ విజయాలు బి.ఆర్.ఎస్. ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. రాబోయే ఎన్నికలలో బి.ఆర్.ఎస్.ను తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని తెలంగాణ కోసం పోరాడి, దానిని సాధించిన పార్టీగా తన గుర్తింపును బలోపేతం చేసుకోవడానికి, అలాగే తన విజయాలు మరియు భవిష్యత్ లక్ష్యాలను ప్రదర్శించడం కోసం ప్రజల మద్దతు ఉండాలి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పార్టీ అధ్యక్షులు జినుకల.విజేందర్, నర్సంపేట మండల మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు. కొడారి. రవి మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ కార్యదర్శి.జినూకల అఖిల్.సీనియర్ నాయకులు మోఢె. రాజిరెడ్డి, ఆరెపల్లి. రాజేందర్,గ్రామ పార్టీ కార్యదర్శి ఎన్ .బాబు,గ్రామ ఉపాధ్యక్షులు, గడ్డమీది. కృష్ణ, జయకృష్ణ, వార్డు.సభ్యులు వడ్లకొండ కిషన్.మిట్టపల్లి. రజిత, రజిత రాజు. కిష్ట. స్వామీ,లక్ష్మీనారాయణ, చేరాలు నాగరాజు, సురేష్, కైలాసం,కుమారస్వామి,(పెద్ద),కుమారస్వామి (చిన్న)తిరుపతి, అఖిల్, ఎండీ. యాకుబ్,. రమేష్,. మల్లేష్,రాజిరెడ్డి, బుచ్చయ్య,. చిన్ని,వినోద్, సాంబయ్య, రజాక్.గోపి పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రంథాలయం ప్రారంభించిన సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్



**తెలుగు గళం న్యూస్ ఐనవోలు/ఏప్రిల్27**
హనుమకొండ జిల్లా:ఐనవోలు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఐనవోలు సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువత, గ్రామ ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉద్యోగరీత్యా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం పెంచుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నర్మద, ఎంపీఓ రఘుపతి రెడ్డి, ఆర్ఐ రాణి, ఏపీవో కుమారస్వామి హాజరయ్యారు. వీరితో పాటు గ్రామ ఉపసర్పంచ్ బరిగల భాస్కర్, వార్డు సభ్యులు నరిగె రాజేష్, బరిగల భరత్, పంచాయతీ ంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లక్నేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు పాతకాల కొమ్ములు మాట్లాడుతూ**

**తెలుగు గళం న్యూస్ లక్నేపల్లి ఏప్రిల్ // 27**
నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామంలో పార్టీ నాయకులు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు ,పార్టీ కార్యకర్తలు ,హాజరై నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. తెలంగాణ అభివృద్ధిలో బిఆర్ఎస్ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధి, రైతుల సంక్షేమం, సంక్షేమ పథకాల అమలులో పార్టీ చేసిన కృషిని వివరించారు. 4 కోట్ల ప్రజల కలలు నిజం చేయడానికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం తెలంగాణ జాతిపిత కేసీఆర్ 2001 ఏప్రిల్ 27 న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేసి ఎన్నెన్నో పోరాటాల నడుమ ప్రత్యేక రాష్ట్రం సాధించిన ఘనత కేసీఆర్ ది.అనంతరం రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి గా పనిచేసి తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశం లోనే నెంబర్ వన్ రాష్ట్రం గా మలిచారని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న గ్రామ పార్టీ బిఆర్ఎస్ పార్టీ



అధ్యక్షుడు పాతకాల కొమ్ములు. ఉప అధ్యక్షుడు భారాపాక భాస్కర్. మండల పార్టీ యూత్ అధ్యక్షుడు గన్న రాజేష్, ఉప సర్పంచ్ గాధం రాజుకుమార్ వార్డు సభ్యుడు పరచికపు సంతోష్ మరియు మాజీ ఎంపీటీసీ పిండి నరేందర్ మాజీ సర్పంచ్ గోడిశాల రాంబాబు, బొర్రా. దేసింగరావు, పాలడుగుల వినోద్ కుమార్, గజ్జె అనీల్, ఇట్టబోయిన పోషలు మిడిమలపు అనిల్, గజ్జే కుమార్, కళ్ళెం సమ్మయ్య , సారయ్య , గాదం రాజశేఖర్, మార్పు మహేందర్, మర్ద నర్సయ్య, ఉల్లెరావు రాజేందర్, సుబ్బారావు, ఆదిరెడ్డి కార్యకర్తలు, గ్రామ నాయకులు , యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# కందుకూరులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం”






**వేంసూరు,ఏప్రిల్ 27(తెలుగుగళం)న్యూస్ :** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి,తేమశాతం తనిఖీ చేసి తుకాలు సోమవారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ ఫెడరేషన్ సౌజన్యంతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తెలిపారు.రైతులకు మద్దతు ధరతో కొనుగోళ్లు నిర్వహించి, పంటకు తగిన ధర అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో: వేంసూరు మండల తహశీల్దార్ మాణిక్ రావు,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గొర్ల వెంకటప్ప రెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి,భరణిపాడు సహకార సంఘం మాజీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు (నాని), కందుకూరు సహకార సంఘం కార్యదర్శి,వ్యవసాయ విభాగ సహాయ అధికారి, మండల కాంగ్రెస్ నాయకులు పల్లెవాడ వాసి మల్లెల్లి నరసింహారావు,గ్రామ నాయకులు, హాజరయ్యారు.

# సిట్టింగ్‌లకు కూడా సీట్లు ఇవ్వను.. బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్

**హైదరాబాద్:**బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశమైన గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ .. కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా పార్టీలో క్రమశిక్షణ లేని నేతలకు గట్టి హెచ్చరికలు చేశారు. ఎవరైనా ఎక్కువ తక్కువ చేస్తే.. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కూడా సీట్లు ఇచ్చేది లేదని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడిన కేసీఆర్.. పార్టీ లైన్ తప్పిన వారిపై కొరఢా తప్పదని తేల్చి చెప్పారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినా.. గులాబీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసినా ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో హడావిడ చేసే నేతలకు ఈసారి కేసీఆర్ బిగ్ వార్నింగ్ ఇచ్చారు. నెట్టింట డ్రామాలతో ప్రజలను, పార్టీలను మోసం చేసే ప్రయత్నాలు ప్రతీసారి పనిచేయవని బీఆర్ఎస్ పార్టీ నేతలకు కేసీఆర్ గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు ఎలా పనిచేస్తున్నారో చూసి.. వారికి పార్టీలో, పదవుల్లో గుర్తింపు ఉంటుందని తేల్చి చెప్పారు. ఇక పార్టీ మారే ఆలోచన చేస్తున్న పలువురు నేతలకు కూడా ఈ సందర్భంగా కేసీఆర్ హెచ్చరికలు చేశారు. అటువైపో కాలు..




ఇటువైపో కాలు వేస్తామంటే కుదరదని తేల్చి చెప్పారు. నేతలంతా పార్టీ పట్ల పూర్తి నిబద్ధతతో ఉండాల్సిందేనని వార్నింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో కొత్త కమిటీల ఏర్పాటు విషయంలో కేసీఆర్ కీలక సూచనలు చేశారు. చురుగ్గా పనిచేసే కార్యకర్తలకు మాత్రమే ఈ కొత్త కమిటీల్లో అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు. కేవలం నేతలకు నచ్చిన వారికో లేదా వారి సన్నిహితులకో పదవులు ఇస్తే ఊరుకునేది లేదని కేసీఆర్ తేల్చి చెప్పారు. ఈ కమిటీల ఎంపికలో ఎవరికైనా అన్యాయం జరిగితే స్వయంగా తనకే ఫిర్యాదు చేయాలని గులాబీ కార్యకర్తలకు కేసీఆర్ కీలక సూచనలు చేశారు. అలాంటి ఫిర్యాదులను స్వయంగా తానే పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. నిఖార్సైన బీఆర్ఎస్ కార్యకర్తలకు.. కొత్త వారికి ఈ కొత్త కమిటీల్లో పెద్దపీట వేయాలని పార్టీ నేతలకు కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు.

మరోవైపు.. రానున్న ఎన్నికలకు సంబంధించి ఇవ్వాల్సిన టికెట్ల విషయంలో ఇప్పటి నుంచే కేసీఆర్ స్పష్టంగా సంకేతాలు ఇచ్చారు. సిట్టింగ్ నేతలు అనేది ముఖ్యం కాదని.. పార్టీలో క్రమశిక్షణతో పనిచేసి, నియమాలను పాటించే వారికి మాత్రమే ప్రాధాన్యం ఉంటుందని తేల్చి చెప్పారు. పార్టీకి విరుద్ధంగా ఎవరైనా పనిచేస్తే.. సిట్టింగ్‌లకు కూడా సీట్లు ఇచ్చే ప్రసక్తే లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజా సమావేశం ద్వారా బీఆర్ఎస్ పార్టీ అంతర్గత విభేదాలకు స్వస్తి చెప్పడమే కాకుండా.. క్షేత్రస్థాయి నుంచి పార్టీని పూర్తిగా ప్రక్షాళన చేయడమే తమ లక్ష్యమని కేసీఆర్ స్పష్టం చేశారు.

# మతం మానవత్వం



ఆ స్టేషన్లో రైలు ఆగినప్పుడు సమయం రాత్రి పది గంటలు కావస్తోంది. అప్పటికే రైలు గంట ఆలస్యమైంది. డిసెంబర్ నెల కావటంతో బాగా చలేస్తోంది. నేను ధరించిన స్వెట్టర్ చలిని పూర్తిగా అడ్డుకోలేక పోతోంది. నా భార్య భారతి చలికి తట్టుకోలేక స్వెట్టర్ పైన ఒక శాలువ కప్పుకొంది. మాకిద్దరికీ ఆకలేస్తోంది. భారతికి రైలు భోజనమంటే ఇష్టంలేదు. అందుకే రైలు దిగాక స్టేషన్‌కి దగ్గర్లో ఉన్న హోటల్‌కెళ్లి భోజనం చేద్దామని చెప్పింది. దానికి నేను ఒప్పుకొన్నాను. కానీ, రైలు ఇంత ఆలస్యంగా గమ్యం చేరుకుంటుందని మేం ఊహించనేలేదు.మేం రైలు దిగినప్పుడు ఆ స్టేషన్ మొత్తం నిర్మానుష్యంగా ఉంది. అంగళ్లు కూడా మూసి ఉన్నాయి. పైగా ప్లాట్‌ఫామ్ పైన కొన్ని వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. అది చూసి మాకు ఆశ్చర్యం కలిగింది."ఏమండీ! ఇంత పెద్ద స్టేషన్లో ఒక్క మనిషి కూడా కనపడ్డం లేదు. మనం తప్ప ఇంకెవరూ రైలు దిగలేదు. అంగళ్లు కూడా మూసి ఉన్నాయి. కనీసం టీ అమ్మే వాళ్లుకూడా లేరు. నా మనసేదో కీడును శంకిస్తోంది" కంగారుగా అంది భారతి."విషయమేమిటో తెలుసుకుందాం, పద" అంటూ నేను సూట్‌కేసు పట్టుకొని, స్టేషన్ మాస్టర్ గదివైపు వడివడిగా కదిలాను. భారతి నన్ను అనుసరించింది.స్టేషన్ మాస్టర్ గదిలో ఆయనతోపాటు ఇద్దరు పోలీసులు కూడా ఉన్నారు."స్టేషన్లో జనమే లేరు.ఎందుకండీ?" ఆత్రంగా స్టేషన్‌మాస్టర్‌ని అడిగాను.ఆయన నావైపు ఆశ్చర్యంగా చూసి.. "మీకు ట్రైన్లో ఎవరూ చెప్పలేదా? నగరంలో గొడవలు జరుగుతున్నాయి. కర్ఫ్యూ విధించారు" అన్నాడాయన. "అలాగా! ఆ సంగతి మాకు తెలియదు. మేం చాలాదూరం నుంచి వస్తున్నాం. మేమొక స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులం. మత సామరస్యంపై రేపు ఇక్కడ జరగబోయే ఒక కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చాం. ఆ సంస్థ ఆఫీసుకి ఫోన్ చేస్తే రెస్పాన్స్ లేదు. సెల్‌ఫోన్ కూడా స్విచ్చాఫ్ వస్తోంది. మీరు చెప్పేదాకా మాకు ఇక్కడి గొడవల గురించి

తెలియదు" అన్నాను."ఈరోజు సాయంత్రం హఠాత్తుగా గొడవలు మొదలయ్యాయి. ఓచోట ఇద్దరు భిన్న మతాలకు చెందిన వ్యక్తుల మధ్య ఏదో విషయంలో చిన్న గొడవ జరిగింది. దాన్ని పెద్ద గొడవగా చిత్రించి ఇరువర్గాల వారు సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. దాంతో అది వైరల్‌గా మారి.. ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. రెండు వర్గాల్లోని అసాంఘిక శక్తులు ఇదే అవకాశంగా చెలరేగిపోయాయి. చీకటి పడ్డాక దుండగులు గుంపులు గుంపులుగా రోడ్ల పైకి వచ్చి కనిపించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారు. లూటీలు చేస్తున్నారు. వారిని కట్టడి చెయ్యటానికి నగరంలో తగినన్ని పోలీసు బలగాలు లేవు. ఈరోజు పక్క రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో బందోబస్తు కోసం చాలామంది పోలీసుల్ని పంపారు. తెల్లవారేవరకు వారు తిరిగి వచ్చే అవకాశం లేదు. అందువల్ల రాత్రి మీరు సురక్షితమైన చోట తలదాచుకోవటం మంచిది" అన్నాడు స్టేషన్ మాస్టార్."అంటే! రాత్రంతా మమ్మల్ని స్టేషన్లోనే ఉండమంటారా?" "ఇక్కడ ఉండటం కూడా మంచిది కాదు. ఇక్కడ కూడా పోలీసుల సంఖ్య తక్కువగా ఉంది. అరగంట క్రితమే ఓ అల్లరి మూక దాడి చేసింది. ప్రచి ఇరువర్గాల వారు సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. దాంతో అది వైరల్‌గా మారి.. ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. రెండు వర్గాల్లోని అసాంఘిక శక్తులు ఇదే అవకాశంగా చెలరేగిపోయాయి. చీకటి పడ్డాక దుండగులు గుంపులు గుంపులుగా రోడ్ల పైకి వచ్చి కనిపించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారు. లూటీలు చేస్తున్నారు. వారిని కట్టడి చెయ్యటానికి నగరంలో తగినన్ని పోలీసు బలగాలు లేవు. ఈరోజు పక్క రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో బందోబస్తు కోసయాణీకులు భయంతో పారిపోయారు. అందువల్ల స్టేషన్‌కి దగ్గర్లో మీకు తెలిసిన వారు ఎవరైనా ఉంటే వారి ఇంటికెళ్లండి" అన్నాడాయన."కానీ, మేం ఈ ఊరికి కొత్త. ఇక్కడ మాకు తెలిసిన వారు ఎవరూ లేరు. మా సంస్థ వారు ఇక్కడి రాజశ్రీ హోటల్లో మా కోసం ఒక గది బుక్ చేశారు. మమ్మల్ని ఎలాగైనా ఆ హోటల్ వరకు చేర్చండి, చాలు"అభ్యర్థిస్తూ అన్నాను."రాజశ్రీ హోటల్ స్టేషన్‌కి దగ్గరే. ఇక్కడి నుంచి సూటిగా వెళితే తొలి చౌరస్తా దాటాక రెండో చౌరస్తాలోనే ఆ హోటల్ ఉంది. నడుచుకుంటూ వెళ్లినా పదిహేను నిమిషాల్లో అక్కడికి చేరుకోవచ్చు. ఒక పోలీసును మీకు తోడుగా పంపిస్తాను. మిమ్మల్ని మొదటి చౌరస్తా దాటించి తిరిగొస్తాడు. అక్కడి నుంచి ఐదారు నిమిషాల్లో మీరు ఆ హోటల్‌కి చేరుకోవచ్చు" అంటూ ఆయన ఓ పోలీసుకు సైగ చేశాడు ఆ పోలీసు ముందుకు కదలగానే మేం అతన్నిఅనుసరించాం.ముగ్గురం స్టేషన్లోంచి బయటికి వచ్చాం. స్టేషన్ ముందు రోడ్డు నిర్మానుష్యంగా ఉంది. బయట మరింత చలిగా ఉంది. ఇప్పుడు చలి కన్నా భయం మమ్మల్ని వణికిస్తోంది. పోలీసు ముందు నడుస్తుంటే మేం వడివడిగా అతని వెనక నడవసాగాం.నాపేరు అశోక్. నా భార్య భారతి. మేం మా ఊర్లో లెక్చరర్లుగా పని చేస్తున్నాం. మాది ప్రేమ వివాహం. మేం కులమతాల కన్నా మానవత్వానికే ఎక్కువ ప్రాధాన్యతనిస్తాం. మానవ సేవయే మాధవ సేవ అని నమ్ముతాం. పెళ్లికి ముందు నుంచే మేం సంఘసేవ చేసేవాళ్లం. ఈ సేవా భావమే మమ్మల్ని ఒక్కటి చేసింది. మాకు పుట్టే పిల్లల్ని కూడా మాలాగే ఆదర్శవంతులు చెయ్యాలని అనుకున్నాం. కానీ, మా పెళ్లయి పదేళ్లు గడిచినా మాకు పిల్లలు పుట్టలేదు. అయినా మేం నిరుత్సాహపడలేదు. తరచుగా అనాథాశ్రమాలకు వెళ్లి అక్కడి అనాథల్నే మా సంతానంగా భావించి వారికి చేతనైన సాయం చేస్తూ, వారితో సరదాగా గడుపుతూ పిల్లలు లేని లోటును తీర్చుకుంటున్నాం. మా సేవను గుర్తించి కొన్ని స్వచ్ఛంద సంస్థల వారు తమ కార్యక్రమాల్లో పాలుపంచుకోవటానికి మమ్మల్ని ఆహ్వానిస్తుంటారు. అదే క్రమంలో రేపు మత సామరస్యంపై ఇక్కడ జరగబోయే ఒక కార్యక్రమంలో పాల్గొనటానికి మేం ఇక్కడికొచ్చాం. కానీ, మేమీ నగరంలో అడుగు పెట్టకముందే ఇక్కడ మత కలహాలు చెలరేగి అనుభవపూర్వకంగా బోధపడింది.మేం పది నిమిషాలు నడిచాక మొదటి చౌరస్తా వచ్చింది. అక్కడ వీధి దీపాలు సరిగ్గా వెలగటం లేదు. అయితే అక్కడి నుంచి కొద్ది దూరంలో రెండో మాకు వీడ్కోలు చెప్పి వెనుదిరిగి వెళ్లిపోయాడు.మేం వేగంగా రెండో చౌరస్తా వైపు కదిలాం. అయితే మేం రెండు నిమిషాలు నడిచామో లేదో రెండో చౌరస్తాలోకి పక్కరోడ్డులోంచి ఓ పెద్ద అల్లరి మూక రావటం కన్పించింది. వారు పెద్దగా కేకలు వేస్తూ వీధి దీపాలు పగులగొడుతూ మేమున్న దిశలోనే రావటం చూసి మేం హడలిపోయాం. అంత చలిలోనూ భయం వల్ల మాకు వైపు కదిలాం.కానీ, అప్పుడే మొదటి చౌరస్తాలో కూడా పక్క రోడ్డులోంచి మరో అల్లరిమూక ప్రవేశించింది. వారు కూడా గట్టిగా కేకలేస్తూ మేమున్న రోడ్డులోకే మళ్లటం చూసి మేం భయంతో వణికిపోయాం. ముందు నుయ్యి వెనక గొయ్యి లాంటి పరిస్థితి మాది. మా మెదడు భయంతో మొద్దుబారింది. ఏం చెయ్యాలో పాలుపోలేదు.మేం ఉన్న చోట వీధి దీపాలు లేకపోవటం వల్ల ఆ అల్లరి మూకలకు మేం కనపడలేదు. కానీ, ఇంకాసేపట్లో వారి దృష్టిలో పడతాం. ఆలోగా మేం తప్పించుకోవాలి అనుకుంటూ అటూఇటూ చూశాం. రోడ్డుకు ఇరువైపులా అన్నీ మూసేసిన అంగళ్లే కన్పించాయి. తప్పించుకోవటానికి చిన్న సందు కూడా కనపడలేదు. అయితే ఆ అంగళ్ల మధ్య ఓ చిన్న ఇల్లు కన్పించింది. వెంటనే ఇద్దరం ఆ ఇంటి దగ్గరికి పరిగెత్తాం. నేను ఇంటి తలుపు తడుతూ.."ప్లీజ్! తలుపు తెరవండి" అని అరిచాను.కొద్దిక్షణాల తర్వాత ఇంట్లో లైటు వెలిగింది. తలుపు పక్కన గల కిటికీ తెరచుకుంది. ఓవ్యక్తి మమ్మల్ని తేరిపార చూస్తూ.."కౌన్?" అనడిగాడు.నేను జవాబు చెప్పబోయి కిటికీలోంచి లోపల గోడకు తగిలించి ఉన్న మక్కా, మదీన ఫొటో చూసి.. ఎందుకైనా మంచిదని ఉర్దూలో మాట్లాడాను."సార్! మాది ఈ ఊరు కాదు. మేం ఇప్పుడే రైలు దిగి వస్తున్నాం. ఇక్కడ గొడవలు జరుగుతున్న సంగతి మాకు తెలీదు. ఇప్పుడు మేం రెండు అల్లరి మూకల మధ్య ఇరుక్కున్నాం. మీ ఇంట్లోకి రానిస్తే కాసేపు ఇక్కడ తల దాచుకుంటాం. ఆ అల్లరిమూకలు వెళ్లిపోగానే మేం కూడా వెళ్లిపోతాం" అన్నాను.

# పర్వతగిరిలో ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం

గులాబీ జెండా ఎగురవేసిన ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు





**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 27**

వరంగల్ జిల్లా:వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండల కేంద్రం చౌరస్తాలో భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు గులాబీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు సాగిన ప్రస్థానం ఎంతో సవాళ్లతో కూడుకున్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కేసీఆర్ ప్రారంభించిన ఉద్యమం అనేక అడ్డంకులు, రాజకీయ ఒత్తిడులు ఎదుర్కొన్నా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల అచంచల సంకల్పంతో ముందుకు సాగిందన్నారు.దీర్ఘకాల పోరాటంలో ఎన్నో త్యాగాలు,నిరాహార దీక్షలు, మిలియన్ మార్చ్,సకల జనుల సమ్మె వంటి ఉద్యమాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ సాధ్యమైందని గుర్తు చేశారు. ఆ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ బీఆర్ఎస్ నేడు బలమైన రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిపాయని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చి సమగ్ర అభివృద్ధి దిశగా నడిపిందన్నారు.తెలంగాణ అభివృద్ధి కొనసాగాలంటే, సంక్షేమ పథకాలు మరింత బలోపేతం కావాలంటే బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం అత్యంత అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్, మాజీ మండల అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్,సర్పంచులు ఏర్పుల శ్రీనివాస్, డెక్క సునీత కుమారస్వామి,ఎలికట్టే కృష్ణవేణి వేణు,రాయబారపు వివేక్, మాజీ సర్పంచులు గొనె సంపత్, అమడగని రాజు యాదవ్, జనార్దన్ రెడ్డి, బొట్ల కిష్టయ్య, కొల్లూరి వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు చిన్నమాధవరావు, జులపెల్లి దేవేందర్ రావు, బొట్ల మధు, రంగు కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, ఎం.డి ముస్తఫా అలీ,భూక్యా వీరన్న, తిరుపతి,వార్డు సభ్యులు చిన్నపెల్లి విజయ,దొమ్మటి రాజు,చిరుత విజయ్,ఇస్లావత్ హరీష్,మాజీ వార్డు కాంటెమ్ ఏకాంతం,మండల నాయకులు బొట్ల భాస్కర్,చిన్నపాక శ్రీకాంత్,పిట్టల రాజు,పసుల శ్రీను, దాసరి రాజు,సరయ్య,వీరచారి, సురేష్, సోషల్ మీడియా నాయకులు దబ్బేట నరేష్,చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో వాడవాడ లా గులాబీ జెండా రెపరెపలు"

ఆవిష్కరణలు చేసిన కూసంపూడి"













**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్27(తెలుగు గళం) న్యూస్:** ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణంలో సోమవారం బి.ఆర్.ఎస్.పార్టీ గులాబీ జెండాలు ప్రతి వార్డులో వాడ వాడ లా రెపరెపలాడాయి.బి ఆర్ఎస్ 26 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని 20 వార్డులో కౌన్సిలర్ బెల్లంకొండ రాము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా గద్దె వద్ద,04 వ వార్డులో షేక్ బాబు ఆధ్వర్యంలో,05 వ వార్డులో గాదె సురేష్,కోనేరు అనురాధ ల ఆధ్వర్యంలో,16 వార్డులో,07 వ వార్డులో రామిశెట్టి కృష్ణ ఆధ్వర్యంలో,08 వ వార్డులో కౌన్సిలర్ చాంద్ పాషా ఆధ్వర్యంలో,01 వ వార్డులో మాజీ కౌన్సిలర్ సూరిబాబు ఆధ్వర్యంలో మాజీ మాజీ మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్ జెండాలు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ప్రజలలో మమేకమై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో: తడికమళ్ళ ప్రకాష రావు,జి,జానీ,జొన్నలగడ్డ కృష్ణ,మిద్దె శ్రీను,వాసు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లాలో డీజిల్ పెట్రోల్ కొరత--
## వాహనదారులు, రైతులు, వ్యాపారాలకు తీవ్ర ఇబ్బందులు








**తెలుగు గళం న్యూస్ వరంగల్, ఏప్రిల్ 27**

వరంగల్ జిల్లాలో డీజిల్ కొరత తీవ్ర సమస్యగా మారింది. జిల్లాలో చాలా ప్రాంతాల్లో డీజిల్, పెట్రోల్ అందుబాటులో లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో నాయుడు పెట్రోల్ పంపు వద్ద మాత్రమే డీజిల్ లభిస్తున్నట్లు సమాచారం ఉండటంతో అక్కడికి భారీగా వాహనాలు తరలివచ్చాయి.డీజిల్ కోసం బంక్ వద్ద పొడవైన క్యూలు కనిపించగా, వాహనాలు రోడ్డుపై నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో ప్రయాణీకులు, వాహనదారులు గంటల తరబడి ఇబ్బందులు పడ్డారు.ఇక డీజిల్ కొరత ప్రభావం రైతులపై కూడా తీవ్రంగా పడుతోంది.ప్రస్తుతం వరి కోతల సీజన్ కొనసాగుతుండగా, డీజిల్ అందుబాటులో లేక హార్వెస్టర్లు, వ్యవసాయ యంత్రాలు నిలిచిపోయాయి. దీనివల్ల కోత పనులు ఆలస్యమవుతూ పంట నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అదే సమయంలో మామిడి సీజన్ కొనసాగుతుండటంతో మామిడి రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తోటల నుంచి మార్కెట్లకు మామిడి తరలించడానికి వాహనాలు అవసరమైనప్పటికీ, డీజిల్ లేక రవాణా వ్యవస్థ స్తంభించిపోతోంది. దీంతో పండ్లు నిల్వ ఉండి నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోంది.ఇక డీజిల్ కొరత ప్రభావం ఇతర వ్యాపారాలపై కూడా పడుతోంది. రవాణాపై ఆధారపడి ఉన్న సరుకు రవాణా, కూరగాయలు, పాలు, నిర్మాణ రంగం వంటి అనేక వ్యాపారాలు అంతరాయం ఎదుర్కొంటున్నాయి.సరుకు సమయానికి చేరకపోవడంతో వ్యాపారులు ఆర్థిక నష్టాలు చవిచూడాల్సి వస్తోంది.ఈ పరిస్థితిపై స్థానికులు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే స్పందించి జిల్లాలో డీజిల్ సరఫరాను సక్రమంగా పునరుద్ధరించాలని ప్రభుత్వం, సంబంధిత అధికారులను కోరుతున్నారు.



## ఫ్యాషన్ ప్రపంచంలో కియారా ప్రయోగం.

కియారా ధరించిన ఒక లెదర్ కోర్సెట్ డ్రెస్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. వేసవిలో లెదర్ దుస్తులు ధరించడం అంటే సాహసమనే చెప్పాలి, కానీ కియారా దానిని ఎంతో సులువుగా, స్టైలిష్‌గా ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ డ్రెస్ లో ఆమె ఎంతో గంభీరంగా కనిపిస్తూనే, తన అందంతో కట్టిపడేస్తోంది. ఎక్కడా అతిగా అనిపించకుండా, కేవలం ఆకృతితోనే మాట్లాడేలా ఈ దుస్తులను రూపొందించారు.వేసవిలో లెదర్..మనం లెదర్ దుస్తులను చూడగానే అవి ఎంతో వేడిగా ఉంటాయని భావిస్తాం. కానీ కియారా ఎంచుకున్న యాంటీడోట్ స్పేస్ లెదర్ కోర్సెట్ వేసవికి తగ్గట్టుగా రూపొందించబడింది. ఇది శరీరాన్ని చక్కగా హత్తుకుంటూనే, ఎక్కడా బరువుగా అనిపించదు. దీనికి ఉన్న హార్ట్ ఆకృతిలోని మెడ భాగం ఆ లెదర్ ఇచ్చే కఠినమైన రూపాన్ని కొంత మెత్తబరిచి, అందంగా చూపిస్తోంది. ఈ కోర్సెట్ కింద ఆమె ధరించిన పల్చని లేస్ స్కర్ట్ ఈ లుక్ కి అసలైన ఆకర్షణ. ఆ స్కర్ట్ లో ఉన్న పూల డిజైన్ మరియు పల్చటి స్వభావం వల్ల గాలి ఆడేందుకు వీలుంటుంది, తద్వారా వేడి తగలకుండా ఉంటుంది. ఇది ఒక తెలివైన ఫ్యాషన్ నిర్ణయం అని చెప్పవచ్చు.సాధారణంగా ఇలాంటి దుస్తులకు ఎక్కువ అలంకరణ అవసరం లేదు. కియారా కూడా అదే సూత్రాన్ని పాటించింది. మెడలో కొన్ని బంగారు గొలుసులను పొరలు పొరలుగా ధరించి, తన అందాన్ని మరింత పెంచుకుంది. జుట్టును వదులుగా వదిలేసి, సహజమైన మేకప్ తో ఎంతో తాజాగా కనిపిస్తోంది. లెదర్, లేస్ వంటి భిన్నమైన పదార్థాలను కలపడం వల్ల ఈ అవుట్‌ఫిట్ ఎంతో కొత్తగా అనిపిస్తోంది.ఫ్యాషన్ చిట్కాలుకియారా అద్వానీ కేవలం ఆధునిక దుస్తులకే పరిమితం కాకుండా, భారతీయ సాంప్రదాయ దుస్తులను కూడా అంతే అద్భుతంగా ధరిస్తుంది. చీరలకు ఆధునిక బ్లౌజులు లేదా కోర్సెట్ టాప్స్ జత చేయడం ఆమె ప్రత్యేకత. ఇది పెళ్లిళ్లు లేదా ఇతర వేడుకలకు ఎంతో అనువైన లుక్ ఇస్తుంది. ఇక వేసవిలో లెదర్ వాడాలనుకునే వారికి ఆమె కొన్ని చిట్కాలను అందిస్తోంది. పల్చని, మెత్తని లెదర్ ను ఎంచుకోవడం, దానిని కాటన్ లేదా షిఫాన్ వంటి గాలి ఆడే బట్టలతో కలిపి ధరించడం వల్ల వేసవిలోనూ లెదర్ ఫ్యాషన్ ను ఆస్వాదించవచ్చు.అలాగే లెదర్ దుస్తులు ధరించినప్పుడు అలంకరణ తక్కువగా ఉంటేనే ఆ దుస్తులకు సరైన గుర్తింపు లభిస్తుంది. నలుపు రంగు మాత్రమే కాకుండా బ్రౌన్ లేదా ఇతర రంగులను కూడా ప్రయత్నించవచ్చు. కియారా తన ప్రతి అడుగులోనూ ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శిస్తూ, వయసుతో లేదా కాలంతో సంబంధం లేకుండా తనదైన ముద్ర వేస్తోంది. ఆమె ఫ్యాషన్ సెన్స్ నేటి తరం యువతులకు ఎంతో స్ఫూర్తినిస్తుంది. వేసవిలో కూడా లెదర్ ధరించి మెరిసిపోవచ్చని ఆమె నిరూపించింది. సరైన అవగాహన, స్టైలింగ్ ఉంటే ఏ రకమైన దుస్తులనైనా మనం ఎంతో హుందాగా ధరించవచ్చని కియారా అద్వానీ మరోసారి చాటి చెప్పింది.

## ఆ స్పోర్ట్స్‌లో తోపు.. నేషనల్ లెవల్‌లో ఆడింది



సినిమా ఇండస్ట్రీలోకి రాక ముందు చాలా మంది రకరకాల పనులు చేశారు. కొంతమంది ఉద్యోగం చేశారు. మరికొంతమంది బిజినెస్ లు చేశారు. అలాగే మరికొంతమంది మంది స్పోర్ట్స్ నుంచి కూడా సినిమాల్లోకి వచ్చారు. సుదీర్ బాబు బ్యాట్మెంట్ లో తోపు, అలాగే శ్రీవిష్ణు క్రికెట్ లో మంచి ప్లేయర్.. ఇప్పుడు సినిమాల్లో చేస్తున్నారు. అలాగే ఈ హీరోయిన్ కూడా స్పోర్ట్స్ లో తోపు.. కానీ ఇప్పుడు హీరోయిన్ గా ఇండస్ట్రీని దున్నేస్తుంది. చిన్న తనం నుంచి గోల్ఫ్ లో ఆమె మంచి క్రీడాకారిణి జూనియర్ నేషనల్ లెవల్ పోటీల్లో కూడా పాల్గొందట ఈ అందాల భామ. అయితే గోల్ఫ్ లో మంచి ఫ్యూచర్ ఉన్నప్పటికీ సినిమాల్లోకి రావాలని దాన్ని పక్కన పెట్టేశా అని తెలిపింది. ఇంతకూ ఆమె ఎవరు అని అనుకుంటున్నారు. ఆమె మరెవరో కాదు స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో రకుల్ ప్రీత్ తక్కువ సమయంలోనే స్టార్ గా మారింది.

చిన్న తనం నుంచి గోల్ఫ్ లో ఆమె మంచి క్రీడాకారిణి జూనియర్ నేషనల్ లెవల్ పోటీల్లో కూడా పాల్గొందట ఈ అందాల భామ. అయితే గోల్ఫ్ లో మంచి ఫ్యూచర్ ఉన్నప్పటికీ సినిమాల్లోకి రావాలని దాన్ని పక్కన పెట్టేశా అని తెలిపింది. ఇంతకూ ఆమె ఎవరు అని అనుకుంటున్నారు. ఆమె మరెవరో కాదు స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో రకుల్ ప్రీత్ తక్కువ సమయంలోనే స్టార్ గా మారింది. వరుస సినిమాలతో స్టార్ డమ్ తెచ్చుకుంది. ఎన్టీఆర్, అల్లు అర్జున్, మహేష్ బాబు, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి హిట్స్ అందుకుంది. కెరీర్ పీక్ లో ఉండగానే బాలీవుడ్ వైపు అడుగులేసింది. అక్కడ పలు సినిమాల్లో మెరిసింది. ఆతర్వాత పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. కాగా పెళ్లి తర్వాత సినిమాల స్పీడ్ తగ్గించింది. తెలుగులో రకుల్ ప్రీత్ సింగ్ కనిపించి చాలా కాలం అయ్యింది. అంతే కాదు వరుసగా ఈ అమ్మడు నటించిన సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో ఆఫర్స్ కూడా తగ్గుతూ వచ్చాయి.వరుస సినిమాలతో స్టార్ డమ్ తెచ్చుకుంది. ఎన్టీఆర్, అల్లు అర్జున్, మహేష్ బాబు, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి హిట్స్ అందుకుంది. కెరీర్ పీక్ లో ఉండగానే బాలీవుడ్ వైపు అడుగులేసింది. అక్కడ పలు సినిమాల్లో మెరిసింది. ఆతర్వాత పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. కాగా పెళ్లి తర్వాత సినిమాల స్పీడ్ తగ్గించింది. తెలుగులో రకుల్ ప్రీత్ సింగ్ కనిపించి చాలా కాలం అయ్యింది. అంతే కాదు వరుసగా ఈ అమ్మడు నటించిన సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో ఆఫర్స్ కూడా తగ్గుతూ వచ్చాయి.ఇదిలా ఉంటే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రకుల్ మాట్లాడుతూ.. మాది ఆర్మీ బ్యాగౌండ్ ఫ్యామిలీ.. చిన్నప్పుడు పెద్దగా సినిమాలు చూసేదాన్ని కాదు. ఎక్కువగా హిందీలోనే సినిమాలు చూసేదాన్ని.. కెరీర్ బిగినింగ్ లో కూడా హిందీ సినిమాలే చేస్తాను అని చెప్పేదాన్ని.. ఆతర్వాత నిర్మాతలు మా నాన్నతో మాట్లాడి మంచి హీరోయిన్ అవుతుంది. లక్షల్లో రెమ్యునరేషన్ తీసుకోవచ్చు అని చెప్పారు.ఆ డబ్బుతో కారు కొనాలి అనిపించింది అని సరదాగా చెప్పుకొచ్చింది రకుల్. ఇదిలా ఉంటే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రకుల్ మాట్లాడుతూ.. మాది ఆర్మీ బ్యాగౌండ్ ఫ్యామిలీ..



## పెద్ది స్పెషల్ సాంగ్ పై క్లారిటీ ఇచ్చిన డైరెక్టర్ బుచ్చిబాబు

టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ మూవీ అంటే ఠక్కున గుర్తొచ్చే సినిమా పెద్ది. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే చాలా కాలంగా వాయిదా పడుతూ వస్తున్న 'పెద్ది' సినిమా జూన్ నెలలో విడుదలవుతుందని గతంలోనే ప్రకటించినప్పటికీ, కచ్చితమైన తేదీపై సందిగ్ధత నెలకొంది. తాజాగా ధనుష్ నటించిన 'కర' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న దర్శకుడు బుచ్చిబాబు, 'పెద్ది' సినిమాను జూన్ 25, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. దీంతో మెగా అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ మూవీలో స్పెషల్ సాంగ్ షూటింగ్ జరుగుతుందని చెప్పాడు. ఈ ప్రకటనలతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.ఒక పల్లెటూరి క్రీడల నేపథ్యంలో (ఎఅశ్రీశ్రీఖస్త్రవ రాజూశీతీం దీుఎఎసతీశీజూ) ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ ఈ సినిమాలో ఒక కీలక పాత్రలో కనిపించబోతుండగా, జగపతిబాబు వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ భారీ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుని చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ఒక క్రేజీ స్పెషల్ సాంగ్ చిత్రీకరణ జరుగుతుందని, దానిపై కూడా త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని బుచ్చిబాబు తెలిపారు.'ఉప్పెన' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న సినిమా కావడం, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరో కావడంతో 'పెద్ది'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదల తేదీ ఖరారు కావడంతో ఇక సినిమా ప్రమోషన్ల జోరు పెరగనుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ధనుష్ నటిస్తున్న కర చిత్రాన్ని తెలుగు, తమిళంలో ఏకకాలంలో రిలీజ్ చేయనున్నారు. ఈనెల 30న ఈ చిత్రం అడియన్స్ ముందుకు రానుంది.

## అల్లు అర్జున్ డ్రాయింగ్ సూపర్ వేస్తాడు.



మారుతి యానిమేషన్ నుంచి సినీ పరిశ్రమలోకి వచ్చిన తీరు, ఆయన జీవిత ప్రయాణం పలు ఆసక్తికర మలుపులతో నిండి ఉంది. 2ఙ యానిమేషన్ చేస్తుండగా ఆయనకు అల్లు అరవింద్ కుటుంబంతో పరిచయం ఏర్పడింది. అల్లు అరవింద్ ఆహ్వానం మేరకు అల్లు అర్జున్, బన్నీకి డ్రాయింగ్ నేర్పడానికి వెళ్లారు. అల్లు అర్జున్ డ్రాయింగ్‌ను చాలా బాగా వేస్తాడని, యానిమేషన్‌పై కూడా అతనికి ఆసక్తి ఉందని మారుతి వెల్లడించారు. ఒక సంవత్సరం పాటు ఎంతో నిబద్ధతతో డ్రాయింగ్ నేర్చుకున్న అల్లు అర్జున్, వ్యాన్‌కోర్ యూనివర్శిటీలో యానిమేషన్ కోర్సులో చేరాలని కూడా భావించాడని మారుతి తెలిపారు.అల్లు అరవింద్ స్వయంగా మారుతిని కూడా స్పాన్సర్ చేయడానికి ముందుకొచ్చారని పేర్కొన్నారు. అయితే, అల్లు అర్జున్ తరువాత సినిమా రంగం వైపు మళ్లారు. ఈ క్రమంలో మారుతికి దర్శకత్వం పట్ల ఆసక్తి కలిగింది. తాను అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరాలనుకుంటున్నట్లు అల్లు అరవింద్‌ను సంప్రదించారు. అల్లు అరవింద్ పవన్ కళ్యాణ్ వద్దకు కూడా పంపించారని, కానీ అంతకుముందు ఒక ముఖ్యమైన సలహా ఇచ్చారని మారుతి గుర్తు చేసుకున్నారు. ఇండస్ట్రీలో వందల మంది కో-డైరెక్టర్లు, అసోసియేట్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఉంటారని అన్నారు.అల్లు అరవింద్ స్వయంగా మారుతిని కూడా స్పాన్సర్ చేయడానికి ముందుకొచ్చారని పేర్కొన్నారు. అయితే, అల్లు అర్జున్ తరువాత సినిమా రంగం వైపు మళ్లారు. ఈ క్రమంలో మారుతికి దర్శకత్వం పట్ల ఆసక్తి కలిగింది. తాను అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరాలనుకుంటున్నట్లు అల్లు అరవింద్‌ను సంప్రదించారు. అల్లు అరవింద్ పవన్ కళ్యాణ్ వద్దకు కూడా పంపించారని, కానీ అంతకుముందు ఒక ముఖ్యమైన సలహా ఇచ్చారని మారుతి గుర్తు చేసుకున్నారు. ఇండస్ట్రీలో వందల మంది కో-డైరెక్టర్లు, అసోసియేట్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఉంటారని అన్నారు.ప్రతి సంవత్సరం వందలాది సినిమాలు వస్తుంటే అందులో విజయవంతమయ్యే దర్శకులు ఒకరో, ఇద్దరో ఉంటారని అల్లు అరవింద్ వివరించారు. ఆ ఒకరిద్దరిలో నువ్వు ఉంటావన్న నమ్మకం ఉంటేనే దర్శకత్వంలోకి వెళ్ళు అని చెప్పిన మాట తన జీవితాన్ని ప్రభావితం చేసిందని మారుతి అన్నారు. తన జీవితంలో అదృష్టం కన్నా కష్టమే ఎప్పుడూ తోడుగా ఉందని, కష్టపడినప్పుడే విజయం, గుర్తింపు లభిస్తాయని మారుతి తన దృక్పథాన్ని పంచుకున్నారు. రాజమౌళి, చిరంజీవి వంటి కష్టపడి పైకి వచ్చిన లెజెండరీ వ్యక్తులను ఉదాహరణగా పేర్కొన్నారు. కలలు కనడం సులభమే కానీ, వాటిని నిజం చేసుకోవడానికి 18 గంటలు కష్టపడటం ముఖ్యమని చెప్పారు.

## వేదం, మిరపకాయ్ సినిమాల్లో నటించిన దీక్షా సేత్ గుర్తుందా



పుట్టింది ఢిల్లీలో అయినా, పెరిగింది మాత్రం భారతదేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో. ఒకప్పుడు 'వేదం' వంటి సినిమాలతో యూత్ కలల రాజకుమారిగా వెలిగిన ఆ సుందరి ప్రయాణం ఇప్పుడు ఒక కొత్త మలుపు తీసుకుంది. ఆమె ఒకప్పుడు టాలీవుడ్ లో మోస్ట్ ప్రామిసింగ్ హీరోయిన్. 'స్టైలిష్ స్టార్' సరసన ఒక వినూత్నమైన పాత్రలో కనిపించి మెప్పించింది. సముద్ర గర్భంలో దాగి ఉన్న ప్రాచీన ఓడల శకలాలను, చరిత్రను వెలికితీసే 'మెరైన్ ఆర్కియాలజిస్ట్' అవ్వాలని కలలు కనింది. కానీ విధి మరోలా తలచింది. ఒక కాలేజ్ ఈవెంట్ లో ఆమెను చూసిన ఒక స్కౌట్, ఆమె జీవిత గమనాన్నే మార్చేశారు. అలా వెండితెరపై 'పూజ'గా మన ముందుకు వచ్చిన ఆ అందాల నటి మరెవరో కాదు.. దీక్షా సేత్.1990 ఫిబ్రవరి 14న ఢిల్లీలో జన్మించిన దీక్షా సేత్ బాల్యం అంతా ప్రయాణాలతోనే గడిచింది. ఆమె తండ్రి ఐటీసీ లిమిటెడ్ లో పనిచేయడం వల్ల ఆయనకు తరచుగా బదిలీలు అయ్యేవి. ఫలితంగా ముంబై, చెన్నై, కోల్‌కతా, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ ఇలా భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఆమె నివసించింది. కేవలం ఇండియాలోనే కాదు, కొన్నాళ్లు నేపాల్‌లోని ఖాట్మండులో కూడా ఉంది. ఈ భిన్నమైన వాతావరణాల్లో పెరగడం వల్ల ఆమెకు విభిన్న సంస్కృతులపై అవగాహన పెరిగింది.


Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State.
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State.
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.